



బంతి..బంతికీ బెట్టింగ్



- ఐపీఎల్ టీ-20 మ్యాచ్‌లపై జోరుగా పందేలు
- ప్లే ఆఫ్‌కు చేరుకోవడంతో మరింతగా..
- వ్యవహారమంతా వాట్సప్ ద్వారానే..
- కోడ్ భాషలో లావాదేవీలు ● యాప్‌ల ద్వారా చెల్లింపులు

నంద్యాల (నూనెపల్లె), మే 21: ఈటింగ్.. ప్లేయింగ్.. బ్యాంకింగ్ ఈ మూడు పదాలు పట్టణాలతోపాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ ఇప్పుడు హోరెత్తుతున్నాయి.. సామాన్యులకు ఈ పదాలు కొత్తగా అనిపించినా క్రికెట్ బెట్టింగ్‌లో పాల్గొనే వారికి సుపరిచితం. గత కొద్ది రోజులుగా ఎన్నికల విధుల్లో అధికార యంత్రాంగం నిమగ్నం కావడంతోపాటు ఎన్నికలు ముగిశాక స్ట్రాంగ్ రూం వద్ద బందోబస్తు, తదితర విషయాలపై బిజీగా ఉంది. ఇదే అదునుగా క్రికెట్ బెట్టింగ్ ముఠాలు రెచ్చి పోతున్నాయి. బంతి బంతికి పందేలు కడుతూ రూ.లక్షలు కొల్లగొడుతున్నాయి. ఇప్పటికే ఐపీఎల్ టీ-20 పోటీలు ప్లేఆఫ్ చేరుకోవడంతో మరింతగా జోరందుకున్నాయి. ఐపీఎల్ విజేతగా ఏజట్టు నిలుస్తుందన్న విషయంపై పందేలు సాగుతున్నాయి. ఐపీఎల్ సీజన్ బెట్టింగ్ నిర్వాహకులు జేబులు నింపుకుంటుండగా పందెంలో సొమ్ము కోల్పోయిన వారు రోడ్డున పడుతున్నారు. మరో వైపు మ్యాచ్‌లు జరగుతుండగా రహస్య స్థలాల్లో దందా సాగిస్తున్నారు. ఎప్పటికప్పుడు కొత్త పంథాలను అవలంబిస్తూ పోలీసులకు చిక్కకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున బెట్టింగ్ సాగుతోందని సమాచారం. ఎక్కువగా వాట్సాప్‌పై ఆధారపడుతున్నారని, యాప్‌ల ద్వారా చెల్లింపులు కొనసాగిస్తున్నారని తెలుస్తోంది.

యువతకు వల

బెట్టింగ్ నిర్వాహకులు యువతకు పెద్ద మొత్తం ఆశ చూపి పందెం కాసేలా చేస్తున్నారు. ఓడిపోతే తమ దగ్గర ఉన్న ఖరీదైన ద్విచక్ర వాహనాలు సెల్‌ఫోన్‌లను తీసుకునే విధంగా చేస్తున్నారు. ఇతర జిల్లాలకు చెందిన కొందరు బుకీలు ఈ ప్రాంతానికి చెందిన నిర్వాహకులతో చేతులు కలిపి కొందరితో ఆడిస్తున్నారు. పాత బుకీలతో పోలీస్ నిఘా ఉండటంతో కొత్త వారిని రంగంలోకి దించుతున్నారు. పోలీసులు పాత బుకీలపై నిఘా పెట్టడానికే పరిమితమవుతుండటంతో కొత్త వ్యక్తుల పని సులభమవుతోంది. ఇదే అదునుగా బెట్టింగ్ రాయుళ్లు కేంద్రాలు ఏర్పాటు చేసుకుని యథేచ్ఛగా దందా నడిపిస్తున్నారు.



కోడ్ భాషలో లావాదేవీలు

ఈటింగ్.. అంటే బెట్టింగ్ ఆడేందుకు సిద్ధమవడం, ప్లేయింగ్.. అంటే మ్యాచ్ స్వరూపాన్ని బట్టి బెట్టింగ్ మార్చడం, బంతి బంతికి గెలుపు ఓటములపై బెట్టింగ్, బ్యాంకింగ్ అంటే బెట్టింగ్ అనంతరం చెల్లింపుల విధానం, ఆరు రూపాయలకు పది ట్యాబ్లెట్స్ లెక్క ఇస్తాను.. అంత కంటే తగ్గదు అంటే ఓ ఓవర్‌కు పది పరుగులు చేస్తారని అర్థం. ఇలాంటి కోడ్ భాషలు మరెన్నో ఉన్నాయి. బెట్టింగ్ నిర్వాహకులు కోడ్ భాషను ఉపయోగిస్తూ బెట్టింగ్ దందా నిర్వహిస్తున్నారు. పందేలు కాసేవారు బుకీల వద్ద రిజిస్టర్ అయిన నంబరు నుంచి ఫోన్ చేస్తేనే మాట్లాడుతారు. అనుమానం వస్తే ఆ నంబరు మార్చేస్తారు. కొత్త నంబరును బెట్టింగ్ ఆడే వారికి మాత్రమే ఇస్తారు. నగదు లావాదేవీలన్నీ మధ్యవర్తుల ద్వారా నడుపుతారు. బెట్టింగ్ ఆడుతున్న సమయంలో ప్రత్యేక భాషను ఉపయోగిస్తారు. గెలిచే అవకాశం ఉన్న జట్టుపై బెట్టింగ్ కాస్తే ఓ విధంగా తక్కువ విజయావకాశాలు ఉన్న జట్టుకు మరో విధంగా కోడ్ భాషను ఉపయోగిస్తూ దందాను కొనసాగిస్తున్నారు. మ్యాచ్ జరుగుతున్న సమయంలో బెట్టింగ్‌లు భారీగానే జరగుతున్నాయి. ఆట ప్రారంభమైనప్పటి నుంచి చివరి బంతి వరకు పందెం కాస్తుంటారు.

తనిఖీలేవి..?

బెట్టింగ్‌లపై ముందస్తు సమాచారం లేక పోవడంతో పోలీసులు పూర్తి స్థాయిలో ఆరా తీయలేకపోతున్నారని ఆ శాఖలోనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో బెట్టింగ్‌రాయుళ్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఈ సీజన్ ఐపీఎల్ పోటీలు ఎలక్షన్ సీజన్‌లో రావడం, పోలీసులు ఎన్నికల విధుల్లో బిజీ కావడం బెట్టింగ్ దందాకు కలిసొచ్చినట్లైంది. గతంలో మ్యాచ్ జరుగుతుండగా పలు చోట్ల తనిఖీలు దాడులు చేసేవారు. అనుమానాస్పదంగా ఉండేవారిని ప్రశ్నించడం అలర్టుగా ఉండటం వంటివి జరిగేవి. ఇప్పుడు ఆ పరిస్థితి కనబడటం లేదు. ఇప్పటికైనా లోపాయికారిగా జరుగుతున్న క్రికెట్ బెట్టింగ్ దందాపై పోలీసులు నిఘా ఉంచి నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.





యాప్‌ల్లోనే చెల్లింపులు

అందుబాటులో ఉన్న వివిధ యాప్‌ల ద్వారా నగదును ముందుగా చెలించి యాప్‌ల్లో పాల్గొంటున్నట్లు సమాచారం. మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక తదితర రాష్ట్రాలకు చెందిన ముఖ్య బుకీలతో ఇక్కడి వారికి సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రత్యేక లైన్ బాక్సు ఆధారంగా ఒకేసారి వంద మందితో బెట్టింగ్ నిర్వహించినా ఎప్పటికప్పుడు చెల్లింపులు చేస్తారు. వందలాది మంది ఒకేసారి లైన్‌లో ఉన్నా ఒకరి మాట మరొకరికి వినపడకుండా సెల్‌ఫోన్‌లో మ్యూట్‌లో ఉంచి చెల్లింపులు జరగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

నూతన ఒరవడి

ఓ పక్క కోడ్ భాష, సెల్‌ఫోన్ ఆన్‌లైన్‌లలో యాప్‌ల ద్వారా ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ నడుస్తోంది. జిల్లా కేంద్రంలో సహా ఇతర ప్రాంతాల్లో బెట్టింగ్‌లు జోరుగా సాగుతున్నట్లు సమాచారం. గతంలో లాడ్జిలు ఇండ్లు, బ్యాచిలర్ గదుల్లో బెట్టింగ్ ఆడేవారు. ప్రస్తుతం నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. టీ, మద్యం దుకాణాల సమీపంలో పట్టణ శివారు ప్రాంతాలు, కొన్ని హోటళ్లు, డాబాలు తమ కేంద్రాలుగా వినియోగిస్తున్నారు.

గాలి వాన



రుద్రవరంలో
కారుపై పడిన చెట్టు

- ఆర్‌అండ్‌బీ రోడ్డుకు అడ్డంగా విరిగిపడిన వృక్షాలు
- నిలిచిపోయిన యాత్రికుల వాహనాలు

రుద్రవరం, మే 21 : రుద్రవరం మండలంలో సోమవారం రాత్రి తీవ్రమైన గాలి వానతో ప్రజలు ఇబ్బందిపడ్డారు. ఉరుములు మెరుపులతో రుద్రవరం నుంచి ఆర్అండ్‌బీ రహదారిలో రెడ్డిపల్లె మెట్ట, నాగలవరం గ్రామాల సమీపంలో చెట్లు విరిగి రహదారి వెంట పడ్డాయి. ఎన్నో ఏళ్ల నుంచి బాటసారులకు నీడనిచ్చిన భారీ వృక్షాలు గాలి వానకు నేలకూలి పడ్డాయి. అహోబిలం నుంచి మహానంది వెళ్లే యాత్రికుల వాహనాలు నిలిచిపోయాయి. కూలి పోయిన చెట్లను స్థానికులు తొలగించాక యథావిధిగా వాహనాల రాకపోకలు సాగాయి.



రుద్రవరం,
రెడ్డిపల్లెమెట్ట గ్రామాల
మధ్య రహదారిపై
వాహనదారులు ఇలా



రుద్రవరం మండలం రెడ్డిపల్లె సమీపంలో
ఆర్అండ్‌బీ రోడ్డుపై కూలిపడిన చెట్లను తొలగిస్తున్న దృశ్యం



రుద్రవరం సమీపంలో నిలిచిపోయిన యాత్రికుల వాహనాలు

ఎగువ అహోబిలంలో రథోత్సవం



ఎగువ అహోబిలంలో రథంపై ఊరేగుతున్న జ్వాలా నరసింహస్వామి

నంద్యాల, మే 21(ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రం ఎగువ అహోబిలంలో జ్వాలా నరసింహస్వామి రథోత్సవాన్ని మంగళవారం అశేష భక్తజనాల మధ్య వైభవంగా నిర్వహించారు. నృసింహస్వామి జయంతి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా వేకువజామునే ఉత్సవమూర్తి జ్వాలా నరసింహస్వామికి పూజలు నిర్వహించారు. అనంతరం జ్వాలా నరసింహస్వామి, చెంచులక్ష్మి అమ్మవార్లను రథంపై ఊరేగించారు.

స్వాతి వేడుకలు: దిగువ అహోబిలం లక్ష్మీనరసింహస్వామి జన్మనక్షత్రమైన స్వాతి వేడుకలను మంగళవారం వేదపండితులు ఘనంగా నిర్వహించారు. వేకువజామునే ఉత్సవమూర్తులు ప్రహ్లాదవరదస్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు పూజలు నిర్వహించి, నవకలశ పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం సుదర్శన హోమాన్ని నిర్వహించారు.

నంద్యాలలో కార్డన్ సెర్చ్

- ఈవీఎంల స్ట్రాంగ్ రూముల వద్ద మూడంచెల భద్రత
- సీసీ కెమెరాలు, కేంద్ర సాయుధ బలగాలతో నిరంతర నిఘా: ఎస్పీ రఘువీర్ రెడ్డి



పత్రాలను
పరిశీలిస్తున్న పోలీసులు



మాట్లాడుతున్న ఎస్పీ
రఘువీర్‌రెడ్డి

నంద్యాల క్రైం, మే 21 : నంద్యాల జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో మంగళవారం కార్డెన్‌సెర్చ్ నిర్వహించినట్లు ఎస్పీ కె. రఘువీర్‌రెడ్డి తెలిపారు. నంద్యాల పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల పోలింగ్‌కు ఈవీఎంలను భద్రపరచిన స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఆర్జీఎం, శాంతిరామ్, ఇంజనీరింగ్ కళాశాలల్లో భద్రపరచిన ఈవీఎంల స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు కేంద్ర సాయుధ బలగాలతో నిరంతర నిఘా వేశామన్నారు. కేంద్ర పోలీసు బలగాల గార్డులు, జిల్లా ఆర్మ్‌డ్ పోలీసు గార్డులు, సివిల్ పోలీస్ బందోబస్తు ఎన్నికల కౌంటింగ్ వరకు కొనసాగుతుందని తెలిపారు. నిరంతరం సీసీ కెమెరాల నిఘా, డీఎస్పీ స్థాయి అధికారి 24గంటల పర్యవేక్షణ ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ వెల్లడించారు. నంద్యాల జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు కొనసాగుతున్నాయన్నారు. సమస్యాత్మక గ్రామాల్లో స్థానిక అన్ని రాజకీయ పార్టీల నాయకులతో జూన్ 4న జరగనున్న కౌంటింగ్ దృష్ట్యా ఎలాంటి అల్లర్లు చెలరేగకుండా పోలీసు అధికారులు వారి స్టేషన్ పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. జిల్లా మొత్తం 30-పోలీసు యాక్ట్ అమల్లో ఉందన్నారు. ఈవీఎంల స్ట్రాంగ్‌రూమ్ పరిసర ప్రాంతాల్లో 144వ సెక్షన్ అమల్లో ఉందని పేర్కొన్నారు.

● **రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్:**

జిల్లా వ్యాప్తంగా మంగళవారం నిర్వహించిన కార్డెన్ సెర్చ్‌లో భాగంగా రౌడీషీటర్లు, నేరచరితులకు, అనుమానితులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. నంద్యాల టూ టౌన్ పరిధిలోని విశ్వనగర్‌లో నిర్వహించిన కార్డెన్‌సెర్చ్‌లో 17మోటార్ సైకిళ్లు, ఒక ఆటో, ఒక కారు మొత్తం 19వాహనాలకు సరైన ధృవపత్రాలు లేని కారణంగా సీజ్ చేశామని ఎస్పీ తెలిపారు. త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవనగర్ వీసీ కాలనీలో 15 మోటార్‌సైకిళ్లు, ఒక ఆటోను మొత్తం 16 వాహనాలను సరైన ధృవపత్రాలు లేని కారణంగా స్వాధీనం చేసుకున్నామన్నారు.

ఎవరు గెలిచినా మీదే గెలుపు

జిల్లా స్థాయి కూపన్ నెం.7

పాఠకుని పూర్తి పేరు : ....

డోరు నెంబరు : .... వీధి పేరు : ....

గ్రామం/పట్టణం : .... మండలం : ....

జిల్లా : .... పోస్టల్ పిన్‌కోడ్ : .... ఫోన్ నెం. ....

కర్నూలు ఉమ్మడి జిల్లాలోని ఒకొక్క అసెంబ్లీ స్థానంలో ఎవరు గెలుస్తారు అనేది, మీరు ఊహించిన అభ్యర్థి ఎదురుగా గడిలో టిక్ ✔ మార్క్ చేయండి.

నియోజకవర్గం పేరు	NDA కూటమి	YSRCP	కాంగ్రెస్	ఇతరులు
1. ఆదోని				
2. ఆలూరు				
3. పత్తికొండ				
4. కోడుమూరు (ఎస్సీ)				
5. ఎమ్మిగనూరు				
6. కర్నూలు				
7. మంత్రాలయం				
8. ఆళ్ళగడ్డ				
9. బనగానపల్లి				
10. డోన్				
11. శ్రీశైలం				
12. నందికొట్కూరు (ఎస్సీ)				
13. నంద్యాల				
14. పాణ్యం				
మొత్తం :				

కూపన్ పూర్తి చేసి వెంటనే ఈ దిగువ అడ్రస్‌కు పోస్టు ద్వారా గానీ, పర్సనల్‌గా గానీ పంపే ఏర్పాటు చేయండి

ఆంధ్రజ్యోతి కార్యాలయము : ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, సర్వే నెం : 1/1 & 1/2, ఇండస్ స్కూల్ దగ్గర, గుత్తి రోడ్డు, పందిపాడు గ్రామ పంచాయితి, కల్లూరు (మం.), కర్నూలు -518002.

*షరతులు వర్తిస్తాయి

ఫీల్డ్ అసిస్టెంట్‌పై ఉపాధి కూలీల నిరసన

అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపణ



ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధి కూలీలు

కొలిమిగుండ్ల రూరల్, మే 21: ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ తమను వేధిస్తోందంటూ కొలిమిగుండ్ల మండలం బెలుం గ్రామానికి చెందిన ఉపాధి కూలీలు నిరసనకు దిగారు. మంగళవారం ఉపాధి పనుల వద్ద నుంచి నేరుగా కొలిమిగుండ్ల ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకొని నిరసన చేపట్టారు. వారం రోజులు పని చేసినా కేవలం రెండు, మూడు రోజులు మాత్రమే హాజరు వేస్తూ గిట్టుబాటు కూలీ లేకుండా చూస్తున్నారని ఆరోపించారు. మరోవైపు ఫీల్డ్ అసిస్టెంట్ తమపై వ్యక్తిగత దూషణలకు దిగుతూ అవమానిస్తోందని ఆరోపించారు. మస్టర్లు ఇచ్చిన సమయంలో ఒక్కో కూలీ నుండి రూ.100 డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఉపాధి కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులంతా తనకే మద్దతు ఇస్తారని, ఎవ్వరికైనా చెప్పుకోండి అంటూ ఫీల్డ్ అసిస్టెంట్ హెచ్చరించినట్లు ఉపాధి కూలీలు ఎంపీడీవో కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. దీనిపై పూర్తిగా విచారణ చేపడతామని అధికారులు హామీ ఇవ్వడంతో ఉపాధి కూలీలు వెనుదిరిగి వెళ్లిపోయారు.

చనుగొండ్లలో చిరుత సంచారం

● భయాందోళనలో గ్రామస్థులు



చనుగొండ్ల గ్రామస్థులతో మాట్లాడుతున్న ఫారెస్టు సిబ్బంది | చనుగొండ్ల గ్రామ పరిసరాల కొండరాళ్ల మధ్య చిరుత

డోన్(రూరల్), మే 21: మండలంలోని చనుగొండ్ల గ్రామ ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు. గ్రామ పరిసరాల్లోని కొండ ప్రాంతాల్లో చిరుత పులి సంచరిస్తున్నట్లు తెలిసి భయాందోళనకు గురవుతున్నారు. అక్కడ ఉన్న కొండరాళ్ల మధ్య చిరుత ప్రసవించిందని, కూనలను చూసేందుకు ఆ ప్రాంతంలో చిరుత రెండు రోజులుగా సంచరిస్తోందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. గ్రామ పరిసరాల్లో గొర్రెలు, పశువుల కాపరులు, చిరుత సంచారాన్ని గమనించి తీసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీంతో అప్రమత్తమైన ఫారెస్టు అధికారులు, సిబ్బందిని చనుగొండ్లకు పంపించారు. డోన్ ఫారెస్ట రేంజర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

వీధి కుక్కల దాడిలో 12 గొర్రెలు మృతి



మృతి చెందిన గొర్రెలు

ఆలూరు, మే 21: ఆలూరు మండలం పెద్దహోతూరు గ్రామంలో వీధి కుక్కల దాడిలో మంగళవారం ములుగుందం హోతురప్పకు చెందిన 12 గొర్రెలు మృతి చెందాయి. మృతి చెందిన గొర్రెల విలువ దాదాపు రూ. లక్ష మేర ఉందని రైతు హోతురప్ప ఆవేదన వ్యక్తం చేశారు. వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

కర్ణాటక మద్యం పట్టివేత

నందవరం, మే 21: మండలంలోని నాగలదిన్నె బ్రిడ్డి దగ్గర వాహనాల తనిఖీలో బాగంగా ఎస్ఐ తిమ్మయ్య మంగళవారం కర్ణాటక మద్యం పట్టుకున్నారు. ఎమ్మిగనూరు మండలం వెంకటగిరి గ్రామానికి చెందిన గొల్ల రామకృష్ణ కర్ణాటక ప్రాంతమైన తలమారి దగ్గర నుంచి బైక్‌పై కర్ణాటక ప్యాకెట్లను తీసుకుని వస్తుండగా ఆయన నుంచి మద్యం, మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. కార్యక్రమంలో సోమశేఖర్, మల్లి పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్య

చాగలమర్రి, మే 21: చాగలమర్రి గ్రామంలోని చింతలచెరువు రహదారిలో నివసిస్తున్న వెంకటసుబ్బమ్మ (52) పురుగుల మందు తాగి మంగళవారం ఆత్మహత్య చేసుకుంది. చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటసుబ్బమ్మలకు ఇద్దరు సంతానం. భర్త చంద్రశేఖర్‌రెడ్డి తనను బంధువుల ఇంటికి పంపలేదని మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేసింది. కుటుంబసభ్యులు స్థానిక కేరళ వైద్యశాలకు తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు పేర్కొన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆళ్లగడ్డ వైద్యశాలకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమణయ్య తెలిపారు.

విద్యుదాఘాతంతో మహిళ మృతి

బనగానపల్లె, మే 21: మండలంలోని యనకండ్ల గ్రామానికి చెందిన సావిత్రి (45) విద్యుదాఘాతంతో మృతి చెందినట్లు బనగానపల్లె పోలీసులు మంగళవారం తెలిపారు. భాగ్యవంతుడు భార్య సావిత్రి ఇంట్లో విద్యుత్ మోటార్‌ను ఆఫ్ చేస్తుండగా కరెంట్ షాక్ కొట్టి అక్కడికక్కడే మృతి చెందింది. ఆమె మృతదేహాన్ని బనగానపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. భర్త భాగ్యవంతుడి ఫిర్యాదు మేరకు బనగానపల్లె పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. వీరికి ఇరువురు కుమారులు ఉన్నారు.

30 లోపు దరఖాస్తు చేసుకోవాలి: జేసీ



మాట్లాడుతున్న జేసీ నారపురెడ్డి మౌర్య

కర్నూలు(కలెక్టరేట్), మే 21: పాణ్యం నియోజకవర్గం ఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్థులు కౌంటింగ్‌కు సంబంధించిన ఏజెంట్ల ఏర్పాటు కోసం ఈ నెల 30వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని పాణ్యం నియోజకవర్గం ఆర్వో, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేశారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఎన్నికల కౌంటింగ్ నిర్వహణపై పాణ్యం నియోజకవర్గ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు 2024లో భాగంగా పాణ్యం నియోజకవర్గానికి సంబంధించిన కౌంటింగ్ రాయలసీమ యూనివర్సిటీలోని ఇంజనీరింగ్ బ్లాకులో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కౌంటింగ్‌కు సంబంధించి పోస్టల్ బ్యాలెట్స్ లెక్కించడానికి ప్రత్యేక గదిలో 6 టేబుల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 6 టేబుల్స్‌కు ఆరుగురు ఏజెంట్లను నియోమించుకోవచ్చన్నారు. కౌంటింగ్‌కు 14 టేబుల్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.

వెబ్‌సైట్‌లో అభిషేకానంతరం టికెట్లు

శ్రీశైలం, మే 21: శ్రీశైలం దేవస్థానంలో మంగళవారం భక్తులకు రూ.500 స్వామివారి అభిషేకానంతర దర్శనం టికెట్లు అందుబాటులోకి వచ్చాయి. మంగళవారం ఆంధ్రజ్యోతి పత్రికలో ప్రచురితమైన 'మల్లన్న సేవాకర్తలపై అదనపు భారం' కథనంపై దేవస్థానం కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజు స్పందించారు. దేవస్థానం వెబ్‌సైట్‌లో నెలకొన్న సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని దేవస్థానం ఐటీ విభాగం సిబ్బందిని ఆదేశించారు. దీంతో మంగళవారం నుంచి వెబ్‌సైట్ ద్వారా మళ్లీ అభిషేకానంతరం టికెట్లు అందుబాటులోకి వచ్చాయి. దీంతో భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

గంజాయి కలకలం



గంజాయిని సీజ్ చేసి తీసుకెళ్తున్న బళ్లారి పోలీసులు

- పల్లెల్లో బానిసలవుతున్న యువకులు
- కర్ణాటక పోలీసుల అదుపులో ఆదోని మండలవాసులు
- 50 కిలోలకు పైగా గంజాయి స్వాధీనం
- మిరప తోటలో గంజాయి మొక్కల సాగు
- ఆదోని ప్రాంతంలో కొరవడిన పోలీసుల నిఘా

ఆదోని, మే 21:

గంజాయి మత్తు పల్లెలను కమ్మేస్తోంది. ఎంతో భవిష్యత్తు ఉన్న యువకులు గంజాయి మత్తుకు బానిసలవుతున్నారు. తక్కువ ధరతో ఎక్కువ మత్తు ఇవ్వడంతో, యువత గంజాయి వైపునకు ఆకర్షితులవుతున్నారు. యవ్వన దశలోనే మత్తు పదార్థాలకు బానిసలుగా మారి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. ఒకప్పుడు పట్టణాలకే పరిమితమైన గంజాయి మత్తు, ఇప్పుడు పల్లెలకు విస్తరించి యువతకు సులువుగా లభిస్తోంది. యువతను పెడదారుల్లో పడేలా చేస్తోంది. జీవితాలను నాశనం చేసే గంజాయి మత్తును యువత ఒక ఫ్యాషన్‌గా భావిస్తోంది. కర్నూలు జిల్లా ఆదోని మండలంలోని సంతేకూడ్లూరు గ్రామంలో మంగళవారం భారీ ఎత్తున గంజాయి లభ్యమైంది. కర్ణాటక పోలీసులు చాకచక్యంగా బయటపెట్టారు. కర్ణాటక పోలీసులు వచ్చి చెప్పే వరకు ఆదోని పోలీసులకు గంజాయి సాగు, విక్రయాలపై ఏమాత్రం తెలియకపోవడం గమనార్హం.

● రెండేళ్లుగా గుట్టుగా గంజాయి

ఆదోని మండలంలోని సంతేకూడ్లూరు గ్రామానికి చెందిన అన్నదమ్ములు రవి, చంద్ర అనే వ్యక్తి తన మిరపపంటలోని కొంతభాగంలో గంజాయి మొక్కలను సాగు చేయడం ప్రారంభించారు. ఆ గంజాయిని ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాలకు గుట్టు చప్పుడు కాకుండా విక్రయించి సొమ్ము చేసుకునేవారు. ఇటీవల కర్ణాటక ప్రాంతంలో గంజాయి విచ్చలవిడిగా లభిస్తుండటంతో కర్ణాటక రాష్ట్రం బళ్లారి పోలీసులు నిఘా ఉంచారు. బళ్లారి నగరంలోని కౌలుబజార్‌లో గంజాయి మత్తులో జోగుతున్న ఓ యువకుడిని అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారణ చేపట్టడంతో అసలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. కర్ణాటక సరిహద్దు ప్రాంతమైన సంతేకూడ్లూరు గ్రామానికి చెందిన వ్యక్తి రవి, చంద్ర అనే వ్యక్తులు తమకు గంజాయిని విక్రయించారని సదరు యువకుడు బళ్ళారి కౌలుబజార్ పోలీసుల ఎదుట అంగీకరించాడు.

హుటాహుటిన చేరుకున్న బళ్లారి పోలీసులు

విషయం తెలియగానే బళ్లారిలోని కౌలుబజార్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన సీఐ ధరమట్టి, ఎస్ఐ వెంకటస్వామి, సిబ్బంది కృష్ణ, వీరేష్, రామనగౌడ్, సోమప్ప, శివపుత్రలు మంగళవారం మధ్యాహ్నం ఆదోనికి చేరుకున్నారు. అక్కడి నుంచి సంతేకూడ్లూరు గ్రామంలోని అన్నదమ్ములు రవి, చంద్రల ఇంటికి చేరుకున్నారు. వారి ఇంటిని కర్ణాటక పోలీసులు సోదా చేయగా దాదాపు రూ.2 కోట్ల విలువైన 50 కిలోల గంజాయి బస్తాలు కనిపించాయి. పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. అక్కడే ఉన్న రవి, చంద్రలను అరెస్టు చేశారు. గంజాయి విక్రేతలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బళ్లారి జిల్లాకు చెందిన సీఐ ధరమట్టి వెల్లడించారు.

● మిరప తోటలో..

సంతేకూడ్లూరు గ్రామానికి చెందిన అన్నదమ్ములు రవి, చంద్ర గత కొన్నేళ్లుగా తమ మిరపపంట తోటలో గంజాయి మొక్కలను గుట్టుగా సాగు చేసేవారు. పైకి రైతులుగా అందరితో మంచి సంబంధాలు కొనసాగిస్తూ గుట్టుగా తమ పొలంలో గంజాయి మొక్కల పెంపకాన్ని చేపట్టారు. గంజాయి మొక్కలున్న ప్రాంతానికి కూలీలతో పాటు ఎవరూ వెళ్లకుండా జాగ్రత్త పడ్డారు. అలా పండించిన గంజాయిని ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాలకు గుట్టుచప్పుడు కాకుండా విక్రయించి సొమ్ము చేసుకున్నారు. ఈ గంజాయి సాగుతో రూ.కోట్లలో సంపాదించినట్లు సమాచారం.

● మత్తు బానిసకు జీవితాలు చిత్తు..

ఎంతో బంగారు భవిష్యత్తు కలిగిన యువకులు మాదకద్రవ్యాల మత్తుకు ఆకర్షితులై కేసుల పాలవుతున్నారు. అంతేకాక వారి తల్లిదండ్రులను శోకసంద్రంలోకి నెడుతున్నారు. యువకులు మత్తులో జల్సాలు చేయడానికి తప్పటడుగులు వేస్తూ, నేర ప్రవృత్తి అలవరుచుకుంటున్నారు. సరదా కోసం అలవాటైన వ్యసనాలు కాస్త, వారి జీవితాలను అంధకారంలోకి నెడుతున్నాయి. ఆదోని రైల్వే స్టేషన్ ప్రాంతంలో చాలామంది వ్యక్తులు గంజాయిని తీసుకుంటున్నా ఆదోని పోలీసులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఒక్క సంతేకూడ్లూరు గ్రామంలోనే కాదు, గుట్టుచప్పుడు కాకుండా చాలా గ్రామాల్లో మిరపపంటలో అంతర్ పంటగా గంజాయిని సాగు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఆదోనితో పాటు పలు గ్రామాల్లో సైతం అక్రమార్కులు గంజాయిని తీసుకొచ్చి విక్రయిస్తుంటే, మరికొందరు గుట్టుచప్పుడు కాకుండా గంజాయి మొక్కలను తమ ఇళ్ల వద్దే పెంచుకోవడం సంచలనంగా మారింది.



సంతేకూడ్లూరు గ్రామంలో 50 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుంటున్న బళ్లారి పోలీసులు



గంజాయి విక్రయదారుడు చంద్రను అదుపులోకి తీసుకెళ్తున్న బళ్లారి పోలీసులు



గంజాయిలో ప్రధాన పాత్ర పోషించిన రవి



పట్టుబడిన గంజాయిని బళ్లారికి తరలిస్తున్న దృశ్యం

స్థిర ఆదాయ మార్గాలపై దృష్టి సారించాలి



బనగానపల్లె, మే 21: స్థిరమైన ఆదాయమార్గాలపై యువరైతులు దృష్టి సారించాలని యాగంటిపల్లె కృషి విజ్ఞానకేంద్రం హైదరాబాద్ జాతీయ వ్యవసాయ పరిశోధన, శిక్షణా యాజమాన్య సంస్థ డైరక్టర్ శ్రీనివాసరావు అన్నారు. గ్రామీణ యువతకు లాభదాయకమైన పొట్టేళ్ళు, మేకల పెంపకంపై శిక్షణా తరగతులు మంగళవారం యాగంటిపల్లె కృషి విజ్ఞాన కేంద్రంలో 5 రోజుల పాటు శిక్షణా తరగతులు కెవికె కోఆర్డినేటర్ ధనలక్ష్మి ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. శ్రీనివాసరావు మాట్లాడుతూ వ్యవసాయంతో ఖచ్చితమైన ఆదాయం రావడం కష్టసాధ్యమని కనుక వ్యవసాయ అనుబంధ రంగం అయిన జీవాల పెంపకంపై యువత దృష్టి సారించాలన్నారు. గొర్రెలు, జీవాల పెంపకంతో శాస్త్రీయ పద్ధతులను అనుసరించి గొర్రెల పెంపకాన్ని వ్యాపారాత్మకంగా మలుచుకొని సుస్థిర ఆదాయ మార్గంగా మలుచుకోవాలన్నారు. వ్యవసాయం సంఘటితంగా చేసుకొని దళారీ వ్యవస్థ బారి నుంచి బయట పడాలన్నారు. అప్పుడే మెరుగైన ధరకు పంట కొనుగోలు చేయవచ్చని సూచించారు. ప్రిన్సిపాల్ సైంటిస్టు బాలకృష్ణ మాట్లాడుతూ దేశంలో 50 శాతం పొట్టేళ్ల, మేకల మాంసం మన తెలుగు రాష్ట్రాల నుంచి ఉత్పత్తి అవుతోందన్నారు. వాటి డిమాండ్ పెరుగుతున్నందున యువత సబ్సిడీ కింద జీవాల పెంపకం లాభదాయకంగా మార్చుకోవాలన్నారు. సీనియర్ సైంటిస్టు ధనలక్ష్మి మాట్లాడుతూ యువత వ్యవసాయ కూలీలుగా కాకుండా స్వయం ఉపాధి అవకాశమైన జీవాల పెంపకాన్ని వ్యాపారంగా మలుచుకొని ఆదాయ మార్గాలు పెంచుకోవాలని కోరారు. డాక్టర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ జీవాలు, కోళ్ల పెంపకం ద్వారా యువత స్వయం ఉపాధి ద్వారా పది మందికి ఉపాధి కల్పించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో లాభదాయకంగా సాంద్రపద్ధతిలో జీవాల పెంపకం అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఓ సురేశ్‌కుమార్, శాస్త్రవేత్తలు రమణయ్య, సుధాకర్, బాలరాజు, ఆదినారాయణ, రవిగౌడ్, లక్ష్మి ప్రియ, నందికొట్కూరు డివిజన్ యువరైతులు పాల్గొన్నారు.

ఖాతాలు ఖాళీ

● బ్యాంకులో నిలువలను దోచుకుంటున్న సైబర్ నేరగాళ్లు

● ఆత్మకూరు ప్రాంతంలో వరుస మోసాలు



బ్యాంకు ఖాతా నుంచి రూ.50 వేలు నష్టపోయిన మహెబూబ్



మోసాలకు వేదికగా మారిన ఆత్మకూరు/నందికొట్కూరు సమాచారం వాట్సాప్ గ్రూప్

ఆత్మకూరు, మే 21: ఆత్మకూరు పట్టణంలోని రహమత్‌నగర్‌కు చెందిన మహెబూబ్ బ్యాంకు అకౌంట్‌లో రూ.50వేలు ఉండగా సోమవారం సాయంత్రం రూ.49,999 వేరే బ్యాంకు అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్ అయినట్లు మెసేజ్ వచ్చింది. దీంతో మంగళవారం ఉదయాన్నే ఆయన తన బ్యాంకు ఖాతా ఉన్న ఆత్మకూరు యూనియన్ బ్యాంకు బ్రాంచ్‌కి వెళ్లి అధికారులకు విషయం చెప్పారు. వారు తమకేమి సంబంధం లేదని చేతులెత్తేశారు. చివరకు ఆయన ఆత్మకూరు పోలీసుస్టేషన్‌కు వెళ్లారు. 1903 సైబర్ క్రైమ్స్ విభాగానికి ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు. సైబర్ క్రైమ్ టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ ద్వారా ఫిర్యాదు నమోదు చేశారు. గత కొద్ది రోజులుగా ఆత్మకూరు ప్రాంతంలో ఇదే తరహాలో బ్యాంకు ఖాతాలు ఖాళీ అవుతున్నట్లు తెలిసింది. బ్యాంకు అధికారుల వద్దకు వెళ్లినా ఫలితం ఉండటం లేదని ఖాతాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వాట్సాప్ గ్రూపుల్లో మరో మోసం :

ఆత్మకూరు, నందికొట్కూరు ప్రాంతాల్లో వాట్సాప్ వేదికగా కొందరు మోసాలకు పాల్పడుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. సుమారు 550 మందికిపైగా సభ్యులతో ఆత్మకూరు, నందికొట్కూరు సమాచారం పేరుతో వాట్సాప్ గ్రూప్‌ను ఏర్పాటు చేశారు. అందులో రచన రచన అనే పేరుతో 9381295474, కీర్తి కీర్తి అనే పేరుతో 9390999349 నంబర్లు మాత్రమే అడ్మిన్లుగా ఉన్నాయి. ఈ రెండు పేర్ల మీదుగా ప్రతిరోజు గ్రూపులో రూ.1000 ఫోన్‌పే చేస్తే ఆఫర్ కింద రూ.1,0500 పది నిమిషాల్లో క్రెడిట్ చేస్తామని, అలాగే రూ.1500 ఫోన్‌పే చేస్తే రూ.18,500 క్రెడిట్ చేస్తామని మెసేజ్‌లు పెడుతున్నారు. ఆ రెండు నంబర్లకు కాల్ చేస్తే నంబర్లు పనిచేయడం లేదు. కేవలం వాట్సాప్ కాల్స్, మెసేజ్‌లు మాత్రమే వెళ్తున్నాయి. అలా అని వాట్సాప్ కాల్ చేసినా వారు స్పందించడం లేదు. కేవలం మెసేజ్‌లకు మాత్రమే రిప్లై ఇస్తున్నారు. తమకు అన్యాయం జరిగిందని ప్రశ్నించే వారి పేర్లను గ్రూప్ నుంచే అడ్మిన్లుగా ఉన్న ఈ ఇద్దరు తొలగిస్తున్నారు. అయితే ఈ గ్రూపులో ఆత్మకూరు, నందికొట్కూరు ప్రాంతాలకు చెందిన పోలీసు, ఇతర శాఖల అధికారులు, మీడియా ప్రతినిధుల నంబర్లు అధికంగా ఉండటం గమనార్హం. ఈ నేరంపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచిచూడాల్సిందే.

కోసిగి, కౌతాళం మండలాలు కీలకం

● మంత్రాలయం గెలుపుపై అంచనాల్లో పార్టీలు

● విజయావకాశాలపై అభ్యర్థుల ఆశలు



మంత్రాలయం, మే 21: ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం మంత్రాలయంలో గెలుపుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ నియోజకవర్గంలో విజయానికి రెండు మండలాలు కీలకంగా మారనున్నాయి. టీడీపీ నుంచి ఎన్.రాఘవేంద్ర రెడ్డి, వైసీపీ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి బరిలో ఉన్నారు. ఈ ఎన్నికల్లో టీడీపీ, వైసీపీ మధ్య నువ్వా.. నేనా అన్న రీతిలో పోలింగ్ జరిగింది. అయితే కోసిగి, కౌతాళం మండలాల ఓటర్లే తమ భవితవ్యాన్ని నిర్ణయిస్తాయన్న ధీమాను అభ్యర్థులు వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో సమస్యాత్మక గ్రామాలు ఉన్నప్పటికీ ప్రశాంత ఓటింగ్ నమోదుపై నాయకులు గెలుపుపై ఆశలు పెట్టుకున్నారు. కోసిగి మండలంలో 83.39 శాతం, కౌతాళం మండలం 84.44 శాతం ఓటింగ్ నమోదైంది. ఇందులో కోసిగి మండలం 46,620 మంది ఓటు హక్కును వినియోగించుకోగా.. కౌతాళం నుంచి 49,439 మంది ఓటేశారు. టీడీపీ నాయకులు ఈ రెండు మండలాల నుంచి వచ్చే మెజారిటీ పైనే గెలుపు ధీమాను వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు ధీటుగా వైసీపీ నాయకులు సైతం కోసిగి, కౌతాళంలో పోటాపోటీగా జరిగినా పెద్దకడుబూరు, మంత్రాలయం మండలాల్లో మెజారిటీ తమకే వస్తుందన్న ఆశతో ఉన్నారు. గత ఎన్నికల్లో పెద్దకడుబూరు మండలంలో వైసీపీకి పదివేల ఓట్లకు పైగా మెజార్టీ వచ్చింది. ఇప్పుడు అదే మండలంలో వైసీపీకి ఐదు వేల దాకా మెజార్టీ వస్తుందంటూ సర్వత్రా చర్చ జరుగుతోంది. ప్రధానంగా బీసీ సామాజికవర్గానికి చెందిన ఓటర్లు కోసిగి, కౌతాళం మండలాలపైనే ఉండటంతో గెలుపు ఓటములు ఆ మండలాలే ప్రధాన కీలకం కానున్నాయనీ రాజకీయ విశ్లేషకులు చర్చిస్తున్నారు.

ఇంటర్ అడ్మిషన్లకు మార్కుల జాబితా చాలు

కర్నూలు(ఎడ్యుకేషన్), మే 21: 2024-25 విద్యాసంవత్సరానికి గాను ఇంటర్ ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్లు పొందే విద్యార్థుల నుంచి మార్కుల జాబితా, లేదా ఆధార్‌కార్డు కాపీ ఇస్తే చాలని కళాశాల ప్రిన్సిపాళ్లకు ఆర్ఐవో ఎస్‌వీఎస్ గురువయ్యశెట్టి మంగళవారం తెలిపారు. అడ్మిషన్ల కోసం ఒరిజినల్ టీసీ, పాస్ సర్టిఫికెట్లు తీసుకురావాల్సిన అవసరం లేదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అడ్మిషన్లు ఇవ్వాలని ప్రిన్సిపాళ్లకు ఆయన సూచించారు.

ఆంధ్రజ్యోతి చిన్న ప్రకటన - పెద్ద స్పందన CLASSIFIEDS

ADMISSIONS

R.R. క్రిష్టియన్ కాలేజి ఆఫ్ నర్సింగ్, కర్నూలు నందు B.Sc (N), P.B. B.Sc (N)/ GNM (స్టాఫ్ నర్స్) & MSRR కాలేజి ఆఫ్ ఫిజియోథెరపి, కర్నూలు నందు (ఫిజియోథెరపి డాక్టర్) కోర్స్ కొరకు మేనేజ్మెంట్ కోటా సీట్లు కొరకు సంప్ర : **94402 89937.**
AJL-186263

CHANGE OF NAME

I, **ABDUL RAHMAN** (Old Name) R/o. H.No: 32-391A, Gadda Street, kurnool dist, AP., I have changed my name as **RAHMAN BASHA** (New Name) S/o.KHASIM MIAH
AJL-186267

WANTED

» టాటా కాపిటల్ లిమిటెడ్ : త్వరలో మన కర్నూల్ జిల్లాలో ప్రారంభం కాబోతున్న మైక్రో ఫైనాన్స్ నందు పనిచేయుటకు లోన్ ఆఫీసర్స్, (బ్రాంచ్ మేనేజర్స్ కావలెను.వయస్సు:30సం.లోపు,అర్హత:డిగ్రీ/ఇంటర్ ఇంటర్వ్యూ తేది: 25-05-2024, 26-05-2024 వాక్-ఇన్-ఇంటర్వ్యూ: ఆదోని: ఫస్ట్‌ఫ్లోర్, 1-188 న్యూ చైతన్య కాలనీ, సదపురం గ్రామ పంచాయితీ, ఆదోని. కర్నూల్: జి షాపింగ్ మాల్, 2వ ఫ్లోర్, 40/439, బి బ్లాక్, ఆర్.ఎస్. రోడ్, కర్నూల్. కాంటాక్ట్ saikumar.posipogu@tatacapital.com
AJB-182405

కావలెను

★ మీ ఇంటి వద్దనే ఉంటూ ఓల్డ్ రికార్డు చూసి, న్యూ రికార్డులు వ్రాయటకు స్త్రీ, పురుష అభ్యర్థులు 12 మంది కావలెను. నెలకు జీతం : 12000. సంప్రః 8374272245.
AJV_192818

CHANGE OF NAME

I, **ZEENATHUNNISA** my husband name AULIA SAUDAGAR IQBAL (Old Name) R/o.H.No:91-4-10, Venkateseswara Nagar, Balaji Nagar, Kurnool Dist, AP, I have to change my husband name as **AULIA SAUDAGAR IQBAL AHMED** (New Name)
AJL-186266

కావలెను

Kurnool జిల్లా లోని ఓర్వకల్లు నందు పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ మరియు సూపర్వైజర్ కావలెను అర్హత **10th Pass, 12hrs duty, PF, ESI,** సదుపాయం కలదు. **Age below 45 Yrs Cell: 9390430299, 9440087632**
AJA-176999

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్రః **7382114647**
AJA- 177000

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటన దారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్ ప్రతిరోజు చిన్న ప్రకటన పెద్ద స్పందన Contact: 99854 11369

దహనక్రియలు , ఉత్తర క్రియలు, శ్రద్ధాంజలి, అశ్రునివాళి, సంతాప, అంత్యక్రియల ప్రకటనలకు ఆంధ్రజ్యోతి లో ప్రకటనలు ఇవ్వండి
జిల్లా యాడ్ పై 25% డిస్కౌంట్ కలదు
వివరాలకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి కార్యాలయములు
ఆంధ్రజ్యోతి కార్యాలయం : నియర్ ఇండస్ స్కూల్, పందిపాడు గ్రామం, కర్నూలు.
కర్నూలు : 99854 11141, 99854 02424, 99854 02544, 97036 18696, 99854 02890, 99591 77333, ఆదోని : 97036 18726, ఎమ్మిగనూరు : 78931 48646,
నంద్యాల : 99854 02121 డోన్: 94911 02749 నందికొట్కూరు : 83092 18935

గ్రామాల్లో కార్డన్ సెర్చ్

నంద్యాల క్రైం, మే 21: నంద్యాల పట్టణంలోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ కవాతు నిర్వహించినట్లు సీఐ నరసింహులు తెలిపారు. దేవనగర్, వీసీ కాలనీ, రాయల్ కాంపౌండ్, కరుణామయ స్కూల్, దేవనగర్ పార్క్‌రోడ్, టీచర్స్‌కాలనీ తదితర ప్రాంతాల్లో స్థానిక పోలీసు అధికారులు, సిబ్బందితో పోలీస్ కవాతు నిర్వహించామని చెప్పారు. సీఐ మాట్లాడుతూ త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఎటువంటి అల్లర్లు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజలందరూ వివాదాలకు దూరంగా ఉండాలని సూచించారు. జిల్లా మొత్తం 30-పోలీస్ యాక్ట్ అమల్లో ఉందని తెలిపారు. రౌడీషీటర్లు, నేర చరిత్ర కలిగిన వ్యక్తులపై నిఘా ఉందని, వారికి కౌన్సెలింగ్ కూడా ఇచ్చామని చెప్పారు. అకస్మాత్తుగా రౌడీషీటర్ల ఇళ్లను కూడా తనిఖీ చేశామన్నారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐలు నవీన్‌కుమార్, నాగరాజు, ధనమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

పాణ్యం: మండలంలోని సుగాలిమెట్ట గ్రామంలో మంగళవారం పాణ్యం సీఐ నల్లప్ప ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ ఆపరేషన నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పోలీసులు అనుమానాస్పద ప్రాంతాల్లో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలోని సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని ఆరు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల ఫలితాల విడుదలతో గ్రామాలలో ఎటువంటి అల్లర్లు, హింసాత్మక ఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో ఓట్ల లెక్కింపు జరిగేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే గ్రామాలలో కార్డన్ సర్చ్ ద్వారా గ్రామీణులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు, ఎన్నికల కోడ్ ఉండడంతో కౌంటింగ్ కేంద్రాల ప్రాంతాలకు వెళ్లకూడదన్నారు. ప్రజలు చట్టవ్యతిరేక కార్యక్రమాలలో పాల్గొంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు తిరిగితే తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ అశోక్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పగిడ్యాల: మండలంలోని ప్రాతకోట గ్రామంలో నందికొట్కూరు సీఐ విజయభాస్కర్ ఆధ్వర్యంలో మంగళవారం కవాతు నిర్వహించారు. ఎన్నికల సందర్భంగా గ్రామంలో వైసీపీ , టీడీపీ నాయకుల మధ్య తలెత్తిన వివాదాలను



జిల్లెల్ల గ్రామంలో ప్రజలతో మాట్లాడుతున్న పోలీసులు

దృష్టిలో ఉంచుకొని కౌటింగ్ జరిగే వరకు గ్రామంలో ఎలాంటి గొడవలు జరగకుండ ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామంలోని ప్రధాన రహదారి వెంట పోలీసులు కవాతు నిర్వహించి గొడవలకు వెళ్లకుండా ప్రశాంతంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐలు జయశేఖర్, లక్ష్మీనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

గోస్పాడు: ఎన్నికల్లో గెలుపు, ఓటములు సహజమని, ఒకరినొక్కరు రెచ్చగొట్టుకునే విధంగా ప్రవర్తించకుండా శాంతియుతంగా మెలగాలని సీఐ శివకుమార్‌రెడ్డి సూచించారు. మంగళవారం జిల్లెల్ల గ్రామంలో గోస్పాడు ఎస్ఐ నాగార్జునరెడ్డి, బండిఆత్మకూరు ఎస్ఐ మల్లికార్జున, మహానంది ఎస్ఐ నాగేంద్ర ప్రసాద్‌తో కలిసి ప్రజలతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో విజయోత్సవ ర్యాలీలు, టపాకాయలు పేల్చడం, ఈలలు, కేకలు వేయకుండా ప్రశాంతంగా ఉండాలని అన్నారు.

ఆత్మకూరురూరల్: మండలంలోని సిద్ధాపురం గ్రామంలో మంగళవారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. అనుమానాస్పద ఇళ్లలో సోదాలు నిర్వహించారు. అలాగే గ్రామ శివార్లలో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో పత్రాలు లేని 5 మోటర్ సైకిళ్లను సీజ్ చేసినట్లు సీఐ నాగభూషణ్ తెలిపారు. అలాగే గ్రామంలోని ప్రజలకు పలు సూచనలు చేశారు. ఆత్మకూరు, కొత్తపల్లి, పాములపాడు ఎస్ఐలు వెంకటనారాయణ రెడ్డి, హరిప్రసాద్, అశోక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

'స్కూల్ బస్సులు కండీషన్‌లో ఉండాలి'



డ్రైవర్లు, క్లీనర్లకు నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న ఎంవీఐ ఏఎస్ఎన్ రెడ్డి

నందికొట్కూరు, మే 21: స్కూల్ బస్సులలో విద్యార్థులు ప్రయాణం చేసే సమయంలో ఆ వాహనాల డ్రైవర్లు, క్లీనర్లు చాలా అప్రమత్తంగా ఉండాలని, అలాగే వాహనాలను తప్పనిసరిగా కండీషన్‌లో ఉంచుకోవాలని ఆత్మకూరు మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఏఎస్ఎన్ రెడ్డి సూచించారు. మంగళవారం నందికొట్కూరు పట్టణంలోని జీవనజ్యోతి, శ్లోకా స్కూల్ మైదానంలో పట్టణంలోని జీవనజ్యోతి, లక్ష్మీచెన్నకేశవ, స్కాలర్స్, శ్లోకా, నవనంది పాఠశాలలకు చెందిన 33 బస్సుల కండిషన్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా 22 రకాల అంశాలపై బస్సుల ఫిట్‌నెస్‌ను పరిశీలించారు. ఇందులో కొన్ని బస్సులకు ఇండికేటర్లు, అత్యవసర డోర్ లాక్, వైపర్లు లేని వాటని స్కూల్స్ ఓపెన్ చేసేలోగా రిపేరి చేయించుకోవాలని సూచించారు. ఎంవీఐ మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని ప్రైవేట్ స్కూళ్లకు సంబంధించిన బస్సులు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాలన్నారు. సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు ముందు పట్టణంలోని 70 బస్సులకుపైగా కండీషన్‌ను పరిశీలించామన్నారు. మిగిలిన బస్సులను ఈ రోజు పరిశీలించామని, చిన్నచిన్న రిపేర్లు ఉన్నవాటిని త్వరగా మరమ్మతులు చేయించుకోవాలని సూచించారు. విద్యార్థులు బస్సు ఎక్కే సమయంలోనూ, దిగే సమయంలో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థులను రోడ్డు దాటించాల్సిన బాధ్యత క్లీనర్లపై ఉందని అన్నారు. డ్రైవర్లకు, క్లీనర్లకు నియమనిబంధలపై పలు సూచనలు చేశారు.

'అధికారులు అప్రమత్తంగా ఉండాలి'



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో విజయరావు

బండిఆత్మకూరు, మే 21: అధికారులు కాలమార్పిడి సమయంలో అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో విజయరావు సూచించారు. మంగళవారం బండిఆత్మకూరు మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షుడు దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. గ్రామాల్లో సీజన్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని, అధికారులు తాగునీటి సరఫరా, పారిశుధ్యం నిర్వహణ పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. స్వచ్ఛమైన తాగునీటి అందజేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. తాగునీరు, విద్యుత్, ఉపాధి, పశుపోషణ, ఆరోగ్య అంశాలపై అధికారులతో చర్చించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

'అక్రమంగా మట్టి తరలిస్తే చర్యలు'



వీఆర్వోలతో మాట్లాడుతున్న తహసీల్దార్ నాగేశ్వరరావు

పగిడ్యాల, మే 21: శ్రీశైలం ముంపు పొలాల నుంచి కొంత మంది అక్రమంగా మట్టిని తరలిస్తున్నట్లు తమకు ఫిర్యాదులు వస్తున్నాయని, అలా చేస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ నాగేశ్వరరావు హెచ్చరించారు. పగిడ్యాల తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం వివిధ గ్రామాలకు చెందిన వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ వీఆర్వోలు గ్రామంలో తనిఖీలు నిర్వహించి మట్టి తరలిస్తున్న వారిని గుర్తించి కేసులు నమోదు చేయించాలన్నారు. పగిడ్యాల గ్రామానికి చెందిన కొంత మంది సంకిరేణిపల్లె గ్రామ సమీపంలోని ముంపు పొలాల నుంచి, నెహ్రూనగర్ గ్రామానికి చెందిన మరికొందరు మూర్వకొండ బురుజుల సమీపంలో అక్రమంగా మట్టిని తరలిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. గ్రామాలకు చెందిన వీఆర్వోలు అందుబాటులో ఉండి మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లను గుర్తించి పోలీసులకు అప్పజెప్పి కేసులు నమోదు చేయించాలని ఆదేశించారు. నెహ్రూనగర్ గ్రామంలో మూడు రోజుల క్రితం ఇన్‌చార్జి ఆర్ఐ చంద్రమౌళి మట్టి తరలిస్తున్న ప్రదేశానికి వెళ్లి మట్టి తరలింపును నిలిపివేయాలని తెలిపినా దళారులు అధికారుల మాటలను పట్టించుకోకుండా మట్టిని తరలించడం విశేషం. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంలో ముంపుకు గురైన పొలాలు ప్రభుత్వ ఆధీనంలో ఉంటాయని, అధికారుల అనుమతులు లేకుండా ఎవరైనా మట్టిని తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే లక్ష్మాపురం గ్రామ సమీపంలోని చెరువుల నుంచి మట్టిని తరలిస్తున్నారని వీఆర్వో భగవాన్‌దాసును తహసీల్దార్ అడగ్గా.. చెరువుల నుంచి మట్టిని రైతులు తరలిస్తున్నారని సమాధానం చెప్పారు. దీంతో అనుమతులు ఎవరిచ్చారని, మైనింగ్ అధికారులు అనుమతులు ఇస్తే చూపించాలని మండిపడ్డారు. వీఆర్వోలు నాగన్న, వెంకటస్వామి, నరసింహులు తదితరులు ఉన్నారు.

సుబ్రహ్మణ్యస్వామికి విశేష పూజలు

శ్రీశైలం, మే 20: శ్రీశైలం మహాక్షేత్రంలో మంగళవారం లోకకల్యాణార్థం ఆలయ ప్రాంగణంలోని సుబ్రహ్మణ్య (కుమారస్వామి) స్వామికి, నందీశ్వర స్వామికి, బయలు వీరభద్రస్వామికి విశేష పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో దేశం శాంతిసౌభాగ్యాలతో విరిసిల్లాలని అర్చకస్వాములు సంకల్పం పఠించారు, అనంతరం పూజా కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిస్వామికి పూజలు చేశారు. పంచామృతాలతో అభిషేకించి మంగళ హారతులు సమర్పించారు.

'బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలి'

వెలుగోడు, మే 21: రైతులు విత్తన కొనుగోలు సమయంలో బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలని ఏవో పవన్‌కుమార్ రైతులకు సూచించారు. మంగళవారం ఆయన వెలుగోడు పట్టణంలోని పలు విత్తన లైసెన్సు దుకాణాలను తనిఖీ చేశారు. ఆయా దుకాణాలలో విత్తనాల నిల్వలు బిల్లులు రికార్డులను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రైతులు విత్తనాలను అధీకృత డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో విత్తన ప్యాకెట్లపై ప్యాచ్ నంబరు, తయారీ, ఎక్స్‌పైరీ తేదీలను చూసి కొనుగోలు చేయాలన్నారు. ఎక్కడ పడితే అక్కడ లూజ్ విత్తనాలను కొనుగోలు చేయరాదని గ్రామాలలో ఎవరైనా అలా లూజ్ విత్తనాలు అమ్మితే వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఆర్బీకే సిబ్బంది యాసిర్, ఆయా దుకాణ యజమానులు పాల్గొన్నారు

PUBLIC NOTICE
UNDER the instructions of my Client M/s. Shriram Finance Limited, Chennai, Branch at Kurnool, I issue the following notice to general public. My Clients intends to grant loan to **Sri M.Satyanarayana, S/o. Mangali Ramudu, Resident of Allur Village, Nandikotkur Mandal, Kurnool Dist.** by keeping the below mentioned property of him as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges, Mortgages, Sale agreements, Court attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice. Otherwise later objections will not bind on my client in this regard.
SCHEDULE OF THE PROPERTY
The property is residential open site (Rick Yard), in Sy No.**220A** of Allur Village, Nandikotkur mAndal, Kurnool Dist. with in sub registration office of Nandikotkur and Dist. registration office of kurnool and bounded as follows : **East:** Rick Yard of Kallam Lakshmi Devamma, **West** : Site of P. Prabhakara Reddy, **North:** Rastha, **South:** Site of P.Prabhakara Reddy.
Total Extent : 217.8 Sq.Yards
BYREDDY VENKATA RAMANA REDDY
ADVOCATE, KURNOOL, CELL: 94400 79646

'పంపిణీకి సిద్ధంగా జీలుగలు'

గోస్పాడు, మే 21: ఖరీఫ్‌లో ప్రధానంగా వేసే వరి పంటకు పచ్చిరొట్టె ఎరువైన జీలుగలు మండలానికి వంద క్వింటాళ్లు వచ్చాయని వ్యవసాయాధికారి స్వప్తిక తెలిపారు. పచ్చిరొట్టె ఎరువులు భూసారాన్ని పెంచుతాయని, రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గిస్తాయని తెలిపారు. దీనివల్ల ఆరోగ్యకరమైన పంటలు పండించుకోవచ్చునని, రైతులు పచ్చిరొట్టె ఎరువులను తీసుకోవాలని సూచించారు. మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో సిద్ధంగా ఉన్నాయని, 10 కేజీల జీలుగ విత్తనాలు రూ.840 అయితే సబ్సిడీ 50 శాతం పోను రూ.440 రైతులు చెల్లించాలని తెలిపారు. రైతులు ఆయా రైతు భరోసా కేంద్రాలలో పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు తీసుకెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు.

ధార్మిక కార్యక్రమాలు ప్రారంభం



కరపత్రాలను విడుదల చేస్తున్న ఆలయ నిర్వాహకులు

వెలుగోడు, మే 21: వెలుగోడు పట్టణంలోని అయ్యప్ప రెడ్డి నగర్ లో వెలసిన లక్ష్మీప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రథమ వార్షికోత్సవం శనివారం జరుగనుంది. ఈ మేరకు తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో హిందూ ధర్మప్రచార ధార్మిక కార్యక్రమాలను మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాలన్నీ టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి జిల్లా శాఖ ఆధ్వర్యంలో 3 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు జిల్లా శాఖ కార్యనిర్వాహకుడు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి, ఆలయ నిర్వాహ కులు బీవీ సత్యనారాయణ తెలిపారు. ఈమేరకు ధార్మిక కార్యక్ర మాలకు సంబంధించిన కరపత్రాలను స్థానిక భక్తులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో రామలింగేశ్వరరెడ్డి, నాగలక్ష్మమ్మ, జ్యోత్స్న, సాలమ్మ, అంజనమ్మ, వెంకటేశ్వర్లు, సంజీవరాయుడు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్యను పరిష్కరించాలి: సీపీఎం



శివపురంలో ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్సీ కాలనీవాసులు

కొత్తపల్లి, మే 21: అధికారులకు, పాలకులకు దళితులంటే అంత చులకనా?, నీటి సమస్యను పరిష్కరించాలని అని సీపీఎం జిల్లా కార్యదర్శి యేసురత్నం, కొత్తపల్లి మండల కార్యదర్శి నక్క స్వాములు డిమాండ్ చేశారు. మంగళవారం వారు మండలంలోని శివపురం ఎస్సీ కాలనీలోని జీఎల్ఎస్సార్ ట్యాంకు వద్ద ఎస్సీ కాలనీ ప్రజలు కలిసి ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నెల రోజులుగా ఎస్సీ కాలనీవాసులకు తాగునీరు అందక ఇబ్బందులు పడుతున్నా కూడా పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెలుగు గంగ వాటర్ స్కీమ్ నుంచి నెల రోజులుగా తాగునీరు అందకపోవడంతో అధికారులు సమీపంలో ఉన్న వ్యవసాయ బోర్లు, బావుల నుంచి గ్రామానికి తాగునీరు సరఫరా చేస్తున్నారు కానీ.. అది కేవలం బీసీ, మైనార్టీ కాలనీల వరకే సరఫరా అవుతోందని అన్నారు. అధికారులు, పాలకులకు తెలిసినప్పటికీ స్పందించక పోవడం పట్ల ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ఎన్నికల ముందు కేవలం రెండు రోజులు మాత్రమే నీరందించి తర్వాత పూర్తిగా నిలిపివేశారని మండిపడ్డారు. ఇప్పటికైనా ఎస్సీ కాలనీకి తాగునీరు అందించకపోతే ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ కార్యాలయాన్ని ఎస్సీ కాలనీ వాసులతో కలిసి ముట్టడిస్తామని హెచ్చరించారు.

నిలిచిపోయిన ప్రహరీ



నిర్మాణం పూర్తికాని పాణ్యం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రహరీ

పాణ్యం, మే 21: పాణ్యంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రహరీ పనులు నిలిచిపోయాయి. రెండేళ్ల క్రితం నాడు నేడు పనుల్లో భాగంగా చేపట్టిన ప్రహరీ నిర్మాణానికి ప్రభుత్వం రూ. 45 లక్షలు మంజూరు చేసింది. నిధులు లేక మధ్యలోనే పనులను నిలిపివేసింది. 65 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ పాఠశాలకు ప్రహరీని నిర్మించాలని ప్రభుత్వాలను కోరుతున్నా పట్టించుకోకపోవడంతో విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టాయి. ఎంతో మంది జాతీయ, రాష్ట్రస్థాయి క్రీడాకారులను అందించిన క్రీడా మైదానానికి సరైన రక్షణ లేకపోవడంతో నిత్యం మైదానంలోకి పశువులు, వాహనాలు రాకపోకలు సాగిస్తుండడంతో క్రీడాకారులకు అంతరాయమేర్పడుతోంది. ఇప్పటికైనా ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ద్యార్థులు, క్రీడాకారులు కోరుతున్నారు. నాడునేడుతో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తయారు చేస్తామని వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నీటి మీద రాతలుగా మారాయి. ఎంఈవో కోటయ్యను వివరణ కోరగా ప్రీ కాస్ట్ కాంపౌండ్ ఏర్పాటు చేయడం కోసం పనులు నిలిపివేసినట్లు తెలిపారు.

నేటి నుంచి విశ్వమాత ఆలయ వార్షికోత్సవం

కొత్తపల్లి, మే 21: మండలం నందికుంట గ్రామ శివారులో వెలసిన విశ్వమాత ఆలయ పంచమ వార్షికోత్సవం పురస్కరించుకుని ఈ నెల 22, 23 తేదీల్లో విశ్వమాత కల్యాణ, రథోత్సవాలను నిర్వహిస్తున్నట్లు విశ్వమాత ఆలయ వ్యవస్థాపకులు బానాల లక్ష్మీనారాయణ ఆచార్యులు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ విశ్వమాత పంచమ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం ఉదయం 5 గంటలకు గోపూజ, గణపతి పూజ, కలశస్థాపన, కుష్మాండబలి, తీర్థప్రసాదల వితరణ, గురువారం ఉదయం మూలవిరాట్ విశ్వమాత నవవిధ పంచామృతాభిషేకాలు, రుద్రహోమం, పూర్ణాహుతి హోమం, ఉదయం 10 గంటల నుంచి పార్వతి పరమేశ్వరుల కల్యాణ మహోత్సవం, అనంతరం భక్తులకు అన్నదానం వంటి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. సాయంత్రం 3 గంటల నుంచి నందికుంట గ్రామ పురవీధుల గుండా నందికోలా, చెక్కభజన మధ్య స్వామివారి రథోత్సవం జరుగుతుందని తెలిపారు.

'ఫీజు లేకుండానే పది సప్లిమెంటరీ పరీక్షలకు అవకాశం'

పాణ్యం/గడివేముల/జూపాడుబంగ్లా/పగిడ్యాల, మే 21: పదో తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులు, అలాగే పరీక్షలకు ఫీజు చెల్లించి గైర్హాజరైన విద్యార్థులు మళ్లీ ఫీజు చెల్లించకుండానే సప్లిమెంటరీ పరీక్షలు రాయొచ్చని పాణ్యం, గడివేముల, జూపాడుబంగ్లా, పగిడ్యాల ఎంఈవోలు సుబ్రహ్మణ్యం, మేరి సునీత, ఎంఈవో చిన్నమద్దిలేటి, సుభాన్ తెలిపారు. తెలిపారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి పదో తరగతి సిలబస్ మారుతుండటంతో విద్యాశాఖ అధికారులు ఈ అవకాశం కల్పించినట్లు వారు తెలిపారు. గత మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షలు రాసేందుకు ఫీజు చెల్లించిన విద్యార్థులు ఈ నెల 24 తేదీ నుంచి జరిగే సప్లిమెంటరీ పరీక్షలకు హాజరు కావచ్చని, ఆన్‌లైన్‌లో హల్‌టికెట్లు డౌన్‌లోడు చేసుకుని పరీక్షలకు హాజరు కావాలని సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కుందూలో ఇసుక అక్రమ తవ్వకాలు



మద్దూరు వద్ద కుందూనదిలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక

పాణ్యం, మే 21: మండలంలోని కుందూ పరివాహ ప్రాంతాలలో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి. గత మూడు రోజులుగా అక్రమార్కులు ఇసుకను తవ్వి యథేచ్ఛగా అమ్ముకుంటున్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇసుకను తవ్వి ట్రాక్టర్ల ద్వారా నంద్యాల మండలంలోని చాపిరేవుల, గోస్పాడు, తదితర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు తెలిసింది. ఇసుక తవ్వకాలపై స్థానిక గ్రామ పంచాయతీ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకవైపు అధికారుల ఎన్నికల హడావుడిలో ఉండగా అక్రమార్కులు ఇష్టానుసారంగా కుందూ నదిలో ఇసుకను తవ్వి అమ్ముకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇసుక తవ్వకాలపై స్థానిక గ్రామస్థులు తహసీల్దారుకు తవ్వకాలు జరిపే వారి వివరాలతో ఫిర్యాదు చేసినా తవ్వకాలు ఆపకపోగా రాత్రివేళల్లో ఇసుక తరలిస్తున్నట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. దీనిపై వీఆర్వో శ్రీనివాసులును వివరణ కోరగా ఇసుక తవ్వకాలపై ఫిర్యాదు రావడం జరిగిందని ఈ మేరకు తహసీల్దారు ఆదేశాల మేరకు కుందూ నదిలో అక్రమ ఇసుక తవ్వకాలను అడ్డుకోవడానికి ప్రయత్నించగా అక్రమార్కులు ఎక్స్‌కవేటర్లు, ట్రాక్టర్లతో పాటు పారిపోయారన్నారు.

మహిళ అదృశ్యం

మిడుతూరు, మే 21: మండలంలోని పీరుసాహేబ్ పేట గ్రామానికి చెందిన మహిళ అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జగన్ మోహన్ తెలిపారు. తన భార్య సోమవారం రోజు నుంచి కనిపించడం లేదని ఆమె భర్త మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి మహిళ ఆచూకీ కోసం గాలిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

జూపాడుబంగ్లా, మే 21: జూపాడుబంగ్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2005-06 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు మంగళవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ చాలా ఏళ్ల తర్వాత కలిసినందుకు సంతోషంగా ఉందన్నారు. నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుని సంతోషంగా గడిపారు. గురువులందరికీ దుశ్శాలువలు, పూలతో సత్కరించారు. అనంతరం అందరూ కలిసి పాఠశాలకు వాటర్ డిస్పెన్సర్‌ను విరాళంగా అందజేశారు. ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, నాగజ్యోతి, విజయలక్ష్మి, షరీఫ్ మియా, సూర్యకళ, ఈశ్వరీబాయి, శ్రీనివాసులు, శైలజ తదితరులు పాల్గొన్నారు.

కమనీయం.. చెన్నకేశవుడి కల్యాణం

● శేష వాహనంపై విహరించిన ఉత్సవమూర్తులు



శేషవాహనంపై విహరిస్తున్న చెన్నకేశవస్వామి

మిడుతూరు, మే 21: మిడుతూరులో వెలసిన లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో మంగళవారం తెల్లవారుజామున చెన్నకేశవస్వామి శ్రీదేవి, భూదేవి అమ్మవార్ల కల్యాణం ఈవో వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. దేవదాయశాఖ అధికారులు, గ్రామ పెద్దలు, భక్తులు చెన్నకేశవుడి, శ్రీదేవి, భూదేవి తలలపై తలంబ్రాలను పోశారు. మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్ఛారణల మధ్య జరిగిన స్వామివార్ల వివాహ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కల్యాణం అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో దేవదాయశాఖ ఈవో ఏడీ వెంకటరమణ, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ తువ్వా చిన్న మల్లా రెడ్డి, కాతా రామచంద్రా రెడ్డి, బన్నూరు నాగిరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, సర్వోత్తమరెడ్డి, కొండా నారాయణ, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

శేషవాహనంపై లక్ష్మీచెన్నకేశవస్వామి

కల్యాణోత్సవం అనంతరం మంగళవారం గ్రామోత్సవం నిర్వహించారు. ఉదయం చెన్నకేశవ స్వామివార్లు శ్రీదేవి, భూదేవి సమేతుడై శేషవాహనంపై గ్రామంలో ఊరేగింపుగా భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం హనుమంతుడ్ని వాహనంగా చేసుకుని గ్రామంలో భక్తులకు దర్శన మిచ్చారు. ముందుగా స్వామివార్లకు దేవదాయశాఖ అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కోట మాసమ్మకు వెండి తొడుగు బహూకరణ



వెండి తొడుగుతో ఊరేగింపుగా బయలుదేరుతున్న భక్తులు

మిడుతూరు, మే 21: మిడుతూరు గ్రామ దేవత కోట మాసమ్మకు మిడుతూరు గ్రామానికి చెందిన దూదేకుల సొకరాబి రూ.లక్ష విలువ చేసే వెండి తొడుగును బహూకరించారు. ఉదయం చెన్నకేశవుడి కల్యాణం నిర్వహించిన అనంతరం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో మేళతాళాలతో ఊరేగింపుగా వెళ్లి కోట మాసమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి వెండి తొడుగును అలంకరించారు. కార్యక్రమంలో సొకరాబి కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనృసింహ స్వామి ఆలయ వార్షికోత్సవం



ఊరేగింపుగా కలశంలో జలాన్ని తీసుకొస్తున్న భక్తులు

నంద్యాల (కల్చరల్), మే 21: నంద్యాలలోని తెలుగుపేటలో వెలసిన మద్దులేటి లక్ష్మీనృసింహ స్వామి ఆలయ 26వ వార్షికోత్సవాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వామివారి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా ఉదయం ఆంజనేయస్వామి దేవస్థానం నుంచి ఊరేగింపుగా జలం తీసుకొని వచ్చి స్వామివారికి, అమ్మవారికి జలాభిషేకం నిర్వహించారు. అనంతరం కలశ స్థాపన, పంచామృతాభిషేకం, స్నపన తిరుమంజనం నిర్వహించి నైవేద్యం సమర్పించారు. తదనంతరం మహా మంగళ హారతి ఇచ్చి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

● నంద్యాలలోని సంజీవనగర్ రామాలయంలో భగవత్ సేవా సమాజ్ ప్రాంగణం కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నృసింహ స్వామి జయంతిని నిర్వహించారు. స్వామికి పంచామృత అభిషేకాలు, విశేష అర్చనలు, మహా మంగళ హారతి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

అష్టదళ పాదపద్మారాధన సేవ

నంద్యాల (కల్చరల్), మే 21: నంద్యాల సంజీవనగర్ రామాలయంలో వెలసిన లక్ష్మీవెంకటేశ్వరుడికి, కాళికాంబ అమ్మవారికి మంగళవారం అష్టదళ పాదపద్మారాధన సేవ నిర్వహించారు. ముందుగా ఉదయం స్వామికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు, హారతులు ఇచ్చారు. అనంతరం అర్చకులు శ్రీకాంత్‌శర్మ, తరుణ్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో పాద పద్మారాధన సేవ నిర్వహించారు. కార్యక్రమంలో భగవత్ సేవా సమాజ్ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

శాశ్వత అన్నదాన పథకానికి విరాళం



భక్తులకు ప్రసాదం అందజేస్తున్న ఏఈవో ఫణిధర్‌ప్రసాద్

శ్రీశైలం, మే 21: శ్రీశైలం దేవస్థానం భక్తుల సౌకర్యార్థం నిర్వహిస్తున్న శాశ్వత అన్నదాన పథకానికి శనివారం హైదరాబాద్‌కు చెందిన కుందూరు శశిధర్‌రెడ్డి అనే భక్తుడు కుటుంబ సభ్యులతో కలిసి రూ.10 లక్షల విరాళాన్ని సహాయ కార్యనిర్వహణాధికారి ఫణిదర్‌ప్రసాద్ అందజేశారు. దేవస్థానం అధికారులు దాతకు స్వామివారి శేషవస్త్రం, ప్రసాదాలు, స్వామి, అమ్మవార్ల చిత్రపటాన్ని అందజేసి సత్కరించారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు



నృత్యం చేస్తున్న కళాకారులు

శ్రీశైలం, మే 21: శ్రీశైల దేవస్థానం ధర్మపథంలో భాగంగా నిర్వహిస్తున్న నిత్యకళారాధన కార్యక్రమంలో మంగళవారం మహబూబ్‌నగర్ హైదరాబాద్‌కు చెందిన నటరాజ డాన్సు అకాడమీ బృందంతో సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్య కళారాధన వేదిక వద్ద నిర్వహించిన కార్యక్రమంలో మహాగణపతిం, ప్రణవనాదం, శివతాండవం, శివపంచాక్షరి, ఓంకారరూపిణి, నటేష కౌత్వం తదితర గీతాలకు కళాకారులు నృత్యాలతో అలరించారు.

రైతుకు ఉపాధి ఊతమిచ్చేదెన్నడో..?

» వ్యవసాయానికి అనుసంధానంపై ప్రభుత్వాల నిర్లక్ష్యం
» కూలీలు దొరక్క అవస్థలు పడుతున్న రైతులు

కొలిమిగుండ్ల రూరల్, మే 21: అందరికీ అన్నం పెట్టే అన్నదాత అడుగడుగునా నిర్లక్ష్యానికి గురవుతూ ఉన్నాడు. అన్నదాతను ఆదు కుంటామని పాలకుల హామీలు ఇవ్వడమేగాని ఆమలు చేయడం లేదు. రాష్ట్రంలో, దేశంలో ఎంతో ప్రాధాన్యత కలిగిన వ్యవసాయానికి ఆసరాగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేస్తామని అన్నదాతలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏన్నో ఏళ్లుగా ఊరిస్తూ ఊసూరు మనిపిస్తున్నాయి. అనేక మార్లు ఎన్నికల సమయాల్లో కూడా రాజకీయ పార్టీలు వ్యవసాయానికి ఉపాధి అనుసంధానంపై ఊకదంపుడు ఉపన్యాసాలిచ్చినా, ఆదిశగా ఒక్క అడుగు కూడా ముందుకు పడడంలేదు. దీంతో అన్నదాతలు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. ఉపాధి అనుసంధానంతో కష్టాల్లో వున్న తమకు ఆర్థిక వెసులుబాటు లభిస్తుందని ఆశలు పెంచుకున్న రైతన్నకు భంగపాటే ఎదురవుతోంది.

● వ్యవసాయానికి అనుసంధానించాలని ఎన్నో ఏళ్లుగా డిమాండ్

పేదోడికి ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో 2005 ఆగస్టు-23న భారత పార్లమెంట్‌లో ఈ చట్టం రూపుదిద్దుకుంది. ఈ పథకాన్ని మొట్ట మొదటగా మన రాష్ట్రంలోని అనంతపురం జిల్లా బండ్లప ల్లిలో 2006 ఫిబ్రవరి-2 అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ ప్రారంభించారు. పథకం అమలులోకి వచ్చిన కొంత కాలనికే పెద్ద ఎత్తున ప్రజాదరణ పొంది, కేంద్ర ప్రభుత్వ పథకాల్లో అతి పెద్ద పథకంగానూ, ప్రజలకు అండగా నిలుస్తున్న పథకంగానూ ప్రజల మన్ననలు అందుకుంటోంది. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఉపాధి హామీ పథకాన్ని రైతులకు అనుసంధానం చేయాలన్న డిమాండ్ ఎంతో కాలంగా వినిపిస్తూనే వుంది. రాజకీయ పార్టీల నేతలు సైతం అనేక మార్లు ఎన్నికల సందర్భంగా కూడా ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేస్తామని హామీ ఇస్తున్నా అది కార్యరూపం దాల్చడంలేదు.

● ఉపాధి నిధులు తమకు నచ్చినట్టు వినియోగిస్తున్న ప్రభుత్వాలు

కేంద్ర ప్రభుత్వం నుంచి పెద్ద ఎత్తున రాష్ట్రానికి వచ్చే ఉపాధి హామీ పథకం నిధులను ప్రభుత్వాలు తమకు నచ్చిన పనులకు వినియోగిస్తున్నాయి. రాష్ట్రంలో గత తెలుగుదేశం ప్రభుత్వం ఉపాధి నిధులను అత్యధికంగా నీరు-చెట్టు పనులకు వినియోగించింది. ఆ తర్వాత అధికారం చేపట్టిన వైసీపీ ప్రభుత్వం ఉపాధి పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఉపాధి నిధుల్లో సింహ భాగం గ్రామాల్లో భవన నిర్మాణాలకు ఉపయోగించారు. గ్రామ సచివాలయ భవనాలు, ఇతర అభివృద్ధి భవనాల పేరుతో విచ్చలవిడిగా ఉపాధి పనులను వినియోగించారు. సకాలంలో కూలీ డబ్బులు కూడా చెల్లించని పరిస్థితులు నెలకొనడంతో కూలీలు ఉపాధి పనులకు వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో గతంతో పోల్చుకుంటే ఉపాధి పనులకు వెళ్లే వారి సంఖ్య సగానికి పడిపోయినట్లు అధికార గణాంకాలే చెబుతున్నాయి. పేదల కడుపు నింపడానికి ప్రవేశ పెట్టిన పథకాన్ని ఉనికి కోల్పోయేలా చేయడం బాధాకరమని పలువురు విమర్శిస్తున్నారు.

● భారంగా మారుతున్న వ్యవసాయం

ప్రకృతి సహకరించకపోవడం. ప్రభుత్వాలు సాయం చేయకపోవడంతో రైతులకు వ్యవసాయం భారంగా మారుతోంది. పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం, సాగులో అమాంతం పెరిగిన ఖర్చుల కారణంగా అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నారు. నిలకడలేని పెట్రోల్, డీజిల్, విత్తనాలు, ఎరువుల ధరలు తడిసి మోపెడవుతున్న సేద్యపు ఖర్చులతో అన్నదాత ఆర్థికంగా చితికిపోతున్నాడు. వరి నాట్లు, కలుపుతీయడం, విత్తు నాటడం, పంట కోతలు ఇలా సాగు నుండి నూర్పిడి వరకు రైతులకు ఎకరాకు రూ15-20 వేల వరకు కూలీ పనుల కోసం చెల్లిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఉపాధి పనులను వ్యవసాయానికి అనుసంధానం చేస్తే అన్నదాతకు కొండంత అండగా నిలుస్తుందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. సాగు ఖర్చులు మిగిలి రైతులకు ఉపశమనం కలుగుతుందని అన్ని వర్గాల వారు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు చిత్తశుద్ధితో ఆలోచించి, ఉపాధిని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని రైతులు, రైతు కూలీలు, వివిధ వర్గాల ప్రజలు కోరుతున్నారు.


ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

అన్ని పార్టీలు నిర్లక్ష్యంగా ఉన్నాయి



గతంలో బీజేపీ, తెలుగుదేశం, వైసీపీ తదితర పార్టీలు ఉపాధి పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేస్తామని హామీ ఇచ్చాయి. కానీ ఎంతో ప్రాధాన్యత కలిగిన రైతుల అంశంపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదు. ఇప్పటికైనా ఆదిశగా ఆలోచించాలి.

- దావీదు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి

వ్యవసాయానికి అనుసంధానం చేయాలి



రైతులు కూలీలు దొరక్క ఇబ్బందులు పడే పరిస్థితులు అనేకం ఉన్నాయి. కష్టాల్లో ఉన్న వ్యవసాయాన్ని గట్టెక్కించాలంటే ఉపాధి అనుసంధానం ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేసి, రైతులను ఆదుకోవాలి.

- ఆవుల సూర్యనారాయణరెడ్డి, రైతు

గ్రామాల్లో గొడవలు సృష్టిస్తే చర్యలు: సీఐ


కొలిమిగుండ్లలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

కొలిమిగుండ్ల రూరల్, మే 21: ఎన్నికల నిబంధనలను అతిక్రమించి గ్రామాల్లో గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని కొలిమిగుండ్ల సీఐ గోపి నాథ్‌రెడ్డి హెచ్చరించారు. మంగళవారం ఆళ్లగడ్డ డీఎస్పీ షర్ఫుద్దీన్ ఆధ్వర్యంలో మండలంలోని పేట్నికోట, కొలిమిగుండ్ల గ్రామా ల్లో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఇరువర్గాలకు చెందిన పలువురి ఇళ్లను, వాహనాల తనిఖీ చేశారు. అనంతరం కొలిమిగుండ్ల, పేట్నికోట గ్రామాల్లోని ప్రధాన వీధుల్లో పోలీసులు కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో సంజామల, కోవెలకుంట్ల ఎస్ఐలు రమేష్‌రెడ్డి, మల్లికార్జున పాల్గొన్నారు.

బేతంచెర్ల: బేతంచెర్ల మండల సీఐ ప్రియతమ్ రెడ్డి ఆధ్వర్యంలో బలపాలపల్లి గ్రామంలో పోలీసులు కవాతు నిర్వహించారు. మంగళవారం మండలంలోని బలపాలపల్లె గ్రామంలో సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణం ఉండేలా ప్రజలకు అవగాహన కల్పించారు.

బనగానపల్లె: బనగానపల్లె పట్టణంలో మంగళవారం ట్రైనీ డీఎస్పీ రఘువీర్ ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు, సర్కిల్ అధికారులతో కలిసి కవాతు నిర్వహించారు. పట్టణంలోని సర్కిల్ పరిధిలోని గ్రామాల్లో ఎలాంటి అల్లర్లు జరుగకుండా ఉండేందుకు చర్యలు తీసుకున్నారు. ట్రైనీ డీఎస్పీ రఘువీర్, సీఐలు గంటా సుబ్బారావు, తిమ్మారెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో వివాదాలకు దూరంగా ఉండాలని, శాంతియుతంగా మెలగాలని కోరారు. రౌడీషీటర్లపై నిఘా ఉంచామన్నారు. కార్యక్రమంలో బనగానపల్లె, నందివర్గం ఎస్ఐలు రామిరెడ్డి, తిరుపాలు, పోలీసులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ: ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పట్టణ సీఐ రమేష్‌బాబు అన్నారు. మంగళవారం ఆళ్లగడ్డ పట్టణంలోని అహోబిలం రోడ్డు, ఎస్వీ ప్యాలేస్, సత్రం వీధుల్లో పోలీసులు కవాతు నిర్వహించారు. రూరల్ సీఐ హనుమం తనాయక్, రూరల్ ఎస్ఐ నరసింహులు, పట్టణ ఎస్ఐలు వెంకటరెడ్డి, నగినా, బీఎస్ఎఫ్ కమాండెంట్లు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు: డీఎస్పీ

రుద్రవరం, మే 21: ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఎన్నికల ఫలితాల రోజున నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఆళ్లగడ్డ డీఎస్పీ షర్ఫుద్దీన్ హెచ్చరించారు. మంగళవారం రుద్రవరం పోలీసు స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ మే 13న జరిగిన సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరగడానికి సహకరించిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. జూన్ 4న ఎన్నికల ఫలితాల రోజున అలాగే సహకరించాలని కోరారు. సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులు, ఆధారాలు లేకుండా కథనాలు రాస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రూపుల అడ్మిన్లు వీటికి బాధ్యత వహించాల్సి ఉంటుందని, అందువల్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల ఫలితాల రోజు అవాంఛనీయ సంఘటనలు చోట చేసుకోకుండా శాంతిభద్రతలకు భంగం కాకుండా 144 సెక్షన్ అమలు చేస్తున్నామన్నారు. ఎన్నికల ఫలితాల రోజున రాజకీయ నాయకులు, కార్యకర్తలు ప్రత్యర్థుల ఇళ్ల ముందు, కార్యాలయాల ముందు టపాసులు కాల్చకూడదని ఆదేశించారు. పెట్రోలు, డీజిల్ వంటి మండే ఆయిల్ నిల్వలు కూడా నిషేధిస్తున్నామన్నారు. పెట్రోలు బంకుల యజమానులు బాటిల్లో పెట్రోలు నింపవద్దని ఆదేశించారు. అనుమతులు లేకుండా బహిరంగ సభలు, సమావేశాలు బైకు ర్యాలీలు నిర్వహించకూడదన్నారు.

'విద్యుత్ శాఖకు రూ.11 లక్షల నష్టం'

రుద్రవరం, మే 21: రుద్రవరం మండలంలో సోమవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు ఉరుములు మెరుపులతో గాలివాన కురిసింది. గాలివానకు విద్యుత్ స్తంభాలు దెబ్బతిని విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. మంగళవారం తెల్లవారుజామున 2.30కు విద్యుత్‌లైన్లు క్లియర్ చేసి విద్యుత్ సరఫరా చేసినట్లు ఏఈ రాఘవేంద్రరెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం నేలకూలిన విద్యుత్ స్తంభాలను ట్రాన్స్‌ఫార్మర్లను సరిచేసి విద్యుత్ సరఫరా అందించినట్లు తెలిపారు. రాత్రంతా విద్యుత్ సిబ్బందితో దగ్గరుండి విద్యుత్ పనులు చేయించినట్లు తెలిపారు. 78 విద్యుత్ స్తంభాలు, రెండు ట్రాన్స్‌ఫార్మర్లు నేలకూలాయని తెలిపారు. దీంతో విద్యుత్ శాఖకు రూ.11 లక్షలు నష్టం వాటిల్లిందని ఏఈ తెలిపారు.

'నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు'

చాగలమర్రి, మే 21: గ్రామాల్లో విత్తనాలు విక్రయించే దుకాణదారులు అక్రమాలకు పాల్పడి రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే లైసెన్స్‌లు రద్దుతో పాటు చర్యలు తప్పవని ఏవో రంగనేతాజీ హెచ్చరించారు. మంగళవారం చాగలమర్రి గ్రామంలోని లక్ష్మీ వెంకటసాయి, వీరభద్రస్వామి దుకాణాలను తనిఖీ చేశారు. విత్తనాల స్టాక్‌ను, రిజిస్టర్లు, బిల్ పుస్తకాలను పరిశీలించారు. దుకాణ డీలర్లు ఎప్పటికప్పుడు స్టాక్ వివరాలను బోర్డ్‌పై ఉంచాలని ఆదేశించారు. రైతులకు తప్పనిసరిగా బిల్లులు పంపిణీ చేయాలన్నారు. కాలం చెల్లిన పురుగు మందులు, విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట వ్యవసాయ సిబ్బంది ఉన్నారు.

'పశువులకు గొంతు వాపు నివారణ టీకాలు'

రుద్రవరం, మే 21: రుద్రవరంలో మంగళవారం 400 పశువులకు గొంతు వాపు టీకాలు వేసినట్లు పశువైద్యాధికారి మనోరంజన్ ప్రతాప్ తెలిపారు. మూడు నెలల దూడ నుంచి ఒక ఈత పశువుల వరకు టీకాలు వేశామన్నారు. పాడి పశువుల యజమానులు స్పందించి పశువులకు టీకాలు వేయించాలని కోరారు. టీకాలు వేయకపోతే పశువులు గొంతువాపు బారిన పడే ప్రమాదం ఉందన్నారు.

గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు

రుద్రవరం, మే 21: మండలంలోని చిన్నకంబలూరు, యల్లావత్తుల, రుద్రవరం కొండమాయపల్లె గ్రామాల్లో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. మారెమ్మ, పెద్దమ్మ, సుంకులమ్మ అమ్మవార్లకు పూజలు చేశారు. మహిళలు గ్రామ దేవతలకు చీరలు, బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

తాగునీటి పైప్‌లైన్ లీకేజీ

● వృథాగా పోతున్న నీరు ● పట్టించుకోని అధికారులు


వృథాగా పోతున్న తాగు నీరు

కోవెలకుంట్ల, మే 21: మ ండలంలోని సౌదరదిన్నె గ్రామంలో తాగునీటి పైప్‌లైన్ లీకేజీ కావడంతో నీరు వృథాగా పోతోంది. గ్రామంలోని ప్రజలకు సాగునీరు సరఫరా చేసేందుకు అధికారులు బోర్ ద్వారా పైప్‌లైన్ ఏర్పాటు చేసి నీటిని సరఫరా చేస్తున్నారు. గ్రామంలోని హెల్త్ క్లినిక్ సమీపంలో పైప్‌లైన్ పగిలి నీరు వృథాగా పోతోంది. మురుగు కాల్వలో నీరు కలిసిపోతున్నాయి. పైప్‌లైన్ పూర్తిగా విరిగిపో వడంతో లీక్ అవుతూనే ఉంది. గ్రామంలో పైప్‌లైన్ లీక్‌జీతో సరిగా తాగునీరు సరఫరా కావడం లేదు. ఈవిషయం ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. అధికారులు స్పందించి పైప్‌లైన్ లీకేజీని అరికట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ఈసీ కోసం రెండు నెలలుగా ప్రదక్షిణలు

» పట్టించుకోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అధికారులు » గగ్గోలు పెడుతున్న రైతు

ప్యాపిలి, మే 21: ప్యాపిలికి చెందిన రైతు జంగం నరేష్ కుమార్ తన పొలానికి సంబంధించిన ఈసీ కోసం సచివాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. దాదాపు రెండు నెలల క్రితం ఈ దరఖాస్తు చేసుకున్నారు. ఇందుకోసం రూ.1100 చలానా కూడా రైతు చెల్లించారు. అయితే వారం రోజులకు రావాల్సిన ఈసీ ఇంతవరకు రాలేదు. దీంతో రైతు సబ్ రిజిస్ట్రారు కార్యాలయంలో చుట్టూ రోజూ తిరుగుతున్నారు. అయితే అధికారుల నుంచి సరైన సమాధానం లేదు. దీంతో మంగళవారం రైతు నరేష్‌కు అనుమానం వచ్చి సచివాలయానికి వెళ్లి ఈసీ దరఖాస్తుపై సిబ్బందితో ఆరా తీశారు. తాము రెండు నెలల క్రితమే దరఖాస్తు చేశామని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి సమాచారం లేదని చెప్పారు. దీంతో తీవ్ర ఆవేదనకు గురైన నరేష్ కుమార్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి అడిగారు. దీంతో సిబ్బంది రిజిస్ట్రార్ లేరని ఈసీ తర్వాత పంపుతామని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవలం వారం రోజుల్లో రావాల్సిన ఈసీ మూడు నెలలైన రాకపోగా, తన ఈసీ దరఖాస్తును అసలు చూడలేదని రైతు ఆరోపిస్తున్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నిర్లక్ష్యాన్ని కలెక్టర్ దృష్టి తీసుకెళ్లనున్నట్లు రైతు తెలిపారు.


సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద రైతు నరేష్ కుమార్

'ఫీజు లేకుండానే పది సప్లిమెంటరీ పరీక్షలకు అవకాశం'

చాగలమర్రి, మే 21: పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించని, అలాగే పరీక్ష ఫీజు చెల్లించి పరీక్ష హాజరు కాని విద్యార్థులు సప్లిమెంటరీ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని ఎంఈవోలు అనూరాధ, న్యామతుల్ల తెలిపారు. మంగళవారం చాగలమర్రి ఎమ్మార్సీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ 24 నుంచి జరిగే పదో తరగతి సప్లిమెంటరీ పరీక్ష లకు ఫీజు చెల్లించకుండానే విద్యార్థులకు అవకాశం కల్పించిందని చెప్పారు. ఫీజు చెల్లించ కపోయినా హాల్ టికెట్లను ఆన్‌లైన్‌లో తీసుకోవాలని సూచించారు.

రుద్రవరం: పదో తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులు, పరీక్షకు హాజరు గైర్హాజరైన విద్యార్థులు ఫీజు చెల్లించకుండానే సప్లిమెంటరీ పరీక్షలకు హాజరు కావచ్చని ఇన్‌చార్జి ఎంఈవో కోటయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 24 నుంచి అడ్వా న్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఉన్నాయని, హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసి ఇవ్వాలని సూచించారు.

డోన్(రూరల్): పదో తరగతి 2024 మార్చిలో పరీక్షలు రాసి ఫెయిల్ అయిన విద్యార్థులు ఫీజు కట్టకపోయినా తిరిగి ఇప్పుడు జరిగే పరీక్షలకు హాజరు కావచ్చని డోన్ మండల విద్యాధికారి ప్రభాకర్ తెలిపారు. మంగ ళవారం ఆయన మాట్లాడుతూ వచ్చే ఏడాది పుస్తకాలు మారే అవకాశం ఉన్నందున ఫెయిల్ అయిన విద్యార్థులు కచ్చితంగా పరీక్షలకు హాజరు కావాలన్నారు. పదో తరగతి 2024 మార్చిలో ఫీజు కట్టిన విద్యార్థులు మాత్రమే వీటికి అర్హులు అని ఆయన తెలిపారు.

కోవెలకుంట్ల: పదో తరగతిలో 2023-24 విద్యా సంవత్సరంలో ఫెయిల్ అయిన వారికి తిరిగి పరీక్షలు రాసుకునే విధంగా ప్రభుత్వం అవకాశం కల్పిస్తోందని కోవెలకుంట్ల మండల విద్యాధికారి వెంకటరామిరెడ్డి, వెంకటసుబ్బ య్యలు మంగళవారం తెలిపారు. ఈనెల 24న పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలకు గత మార్చిలో హాజరు కాని, ఫెయిల్ అయిన విద్యా ర్థులందరూ పరీక్షా ఫీజులు చెల్లించకపోయినా పరీక్షలు రాయడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. హాల్‌టికెట్లు ఆన్‌లైన్‌లో ఉంచినట్లు తెలిపారు.

బనగానపల్లె: గత మార్చిలో పదో తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులంతా ఎలాంటి ఫీజు చెల్లించకుండా తిరిగి సప్లిమెంటరీ పరీక్షలు రాసుకునే విధంగా ప్రభుత్వం అవకాశం కల్పించిందని మండల విద్యాధికారి స్వరూర మంగళవారం తెలిపారు. ఎంఈవో కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ఈనెల 24న పదోతరగతి సప్లిమెంటరీ పరీక్షలకు గత మార్చిలో ఫీజులు చెల్లించి హాజరు కాని, ఫెయిల్ అయిన విద్యార్థులందరూ పరీక్షా ఫీజులు చెల్లించక పోయినా పరీక్షలు రాయడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు.

వైభవంగా లక్ష్మీచెన్నకేశవ స్వామి కల్యాణం


అవుకులో లక్ష్మీ చెన్నకేశవ స్వామి కల్యాణాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

అవుకు, మే 21: అవుకు పట్టణంలోని లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో స్వామి, అమ్మవారి కల్యాణాన్ని ఆలయ అర్చకులు మంగళవారం తెల్లవారుజామున 5:21 నిమిషాలకు వైభవంగా నిర్వహించారు. భక్తులు భారీగా తరలివచ్చి కల్యాణాన్ని తిలకించారు. రాత్రి స్వామి అమ్మవార్లను హనుమంత వాహనంపై ఊరేగించారు. కార్యక్రమంలో గ్రామ రైతు సంఘం పెద్దలు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతి వేడుకలు

బనగానపల్లె, మే 21: పట్టణంలోని రవ్వలకొండలో వెలసిన పావన నరసింహస్వామి దేవస్థానంలో స్వాతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి అభిషేకాలు, కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించారు. అనంతరం ట్రస్ట్ బోర్డు సమావేశం నిర్వహించారు. కార్యక్ర మంలో ఆలయ నిర్మాణ కర్త పావన నరసింహమూర్తి, ఆలయ ట్రెజరర్ దండు స్వేత, సెక్రటరీ రమణమ్మ, సభ్యులు దండు మునయ్య, నాగరాజు, వెంకట లక్ష్మమ్మ, తులసమ్మ, భక్తులు పాల్గొన్నారు.

మద్దిలేటి స్వామి క్షేత్రంలో నేడు జన్మనక్షత్ర వేడుకలు

బేతంచెర్ల, మే 21: మండలంలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివారులో వెలసిన మద్దిలేటి నరసింహస్వామి జన్మనక్షత్ర వేడుకలు బుధవారం నిర్వహిం చనున్నట్లు ఉప కమిషనర్, ఆలయ కార్యనిర్వహణాధికారి రామాంజనేయులు, ఆలయ చైర్మన్ సీతారామచంద్రుడు మంగళవారం తెలిపారు. స్వామివారి జన్మనక్షత్రం వైశాఖ శుద్ధ చతుర్దశి స్వాతి నక్షత్రం నరసింహ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి నవ కలిశారాధన, అగ్ని ప్రతిష్ఠ, ఆదివాసలక్ష్మీ నరసింహహోమం, మహా పూర్ణాహుతి నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

పుట్టా పెద్దమ్మకు ప్రత్యేక పూజలు

బేతంచెర్ల, మే 21: బేతంచెర్ల-బనగానపల్లె రహదారిలో వెలసిన పుట్టా పెద్దమ్మ అమ్మవారికి మంగళవారం వైశాఖ మాసాన్ని పురస్కరించుకుని అమ్మవారికి కుంకుమార్చనలు, అభిషేకాలు అర్చకులు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

బిందె మినరల్ వాటర్ రూ.15


బిందెలకు నీరు పడుతున్న వాటర్ బాయ్

బేతంచెర్ల, మే 21: బేతంచెర్ల పట్టణంలో ప్రైవేటు మినరల్ వాటర్ ట్యాంకుల వద్ద వ్యాపారం జోరందుకుంది. సంచార వాటర్ ట్యాంకు వద్ద ఒక బిందె నీరు రూ.15 కొనడం ఇబ్బందిగా ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో పలు కంపెనీల పేరుతో మినరల్ వాటర్ ప్లాంటు ఏర్పాటు చేసి బిందె రూ.10 నుంచి ఏకంగా రూ.15 విక్రయించడం వల్ల ప్రజలు కొనలేకపోతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ కాలనీలో శుద్ధ జలం బిందె రూ.2, ఇతర ప్రాంతాల్లో రూ.5 ప్రకారం విక్రయించాలి. అయితే.. బేతంచెర్లలో ఒక బిందె రూ.10 నుంచి 15 ఇంటింటికి తిరిగి వసూలు చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

'పశు వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి'

చాగలమర్రి, మే 21: పశువులకు వచ్చే వ్యాధులతో రైతులు అప్రమత్తంగా ఉండాలని పశువైద్యాధికారి సాయిబాబా సూచించారు. వర్షాలు కురుస్తుండటంతో పశువులు, గొర్రెలు, మేకలకు వివిధ వ్యాధులు సోకే ప్రమాదం ఉందని, వ్యాధులు సోకిన వెంటనే వైద్య చికిత్సలు చేయించుకోవాలని సూచించారు. వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలన్నారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది ఉన్నారు.

బనగానపల్లె: పశువులకు వచ్చే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని బనగానపల్లె పశువైద్యశాల సహాయ సంచాలకుడు డాక్టర్ మారుతీ సకారం తెలిపారు. మంగళవారం నందవరం గ్రామంలో వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలకరి వర్షాల సమయంలో పశువులకు గొంతువాపు, జబ్బువాపు, చిటుక వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో నందవరం పశువైద్యాధికారి శ్రీకాంత్‌రెడ్డి, సిబ్బంది జయరాంనాయక్, మాధవ, మధు పాల్గొన్నారు.

'మస్టర్లు సక్రమంగా నిర్వహించాలి'

చాగలమర్రి, మే 21: గ్రామాల్లో ఉపాధి పనులు చేసే కూలీల మస్టర్లను సక్రమంగా నిర్వహించాలని ఉపాధి ఏపీవో నిర్మల సూచించారు. మంగళవారం బ్రాహ్మణపల్లె గ్రామంలో ఉపాధి కూలీలు చేస్తున్న ఫారంపాండ్ పనులను పరిశీలించారు. 980 మంది కూలీలు ఉపాధి పనులకు వస్తున్నారని, వర్షాలు పడటంతో ఉపాధి పనులు చేయడానికి కూలీల సంఖ్య తగ్గిందని అన్నారు. గ్రామాల్లో రైతులను పండ్ల తోటలు సాగు చేసుకునేందుకు ప్రోత్సహించాలని సిబ్బందికి సూచించారు. ఆమె వెంట టీఏ, ఎఫ్ఏ ఉన్నారు.

వైభవంగా చెన్నకేశవస్వామి పల్లకీ ఉత్సవం


చెన్నకేశవ స్వామి ఉత్సవమూర్తులను ఊరేగిస్తున్న భక్తులు

చాగలమర్రి, మే 21: మండలంలోని మల్లేవేముల గ్రామ సమీపంలో వెలసిన చెన్నకేశవ, సంజీవరాయ బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం చెన్నకేశవ ఉత్సవమూర్తులతో పల్లకీ ఉత్సవం వైభవంగా నిర్వహించారు. వేద పండితుల ఆధ్వర్యంలో చెన్నకేశవ, సంజీవరాయ ఉత్సవమూర్తులను సింహవాహనంపై కొలువుదీర్చి గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయంలో సింహవాహన ఉత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి, ఈవో నర్సయ్య, కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

త్యాగరాజ స్వామి గ్రామోత్సవం


త్యాగరాజ స్వామి చిత్రపటంతో గ్రామోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

రుద్రవరం, మే 21: రుద్రవరంలో మంగళవారం త్యాగరాజస్వామి ఆరాధనలో భాగంగా చిత్రపటంతో పురవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. నాయీ బ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. భారీ సంఖ్యలో మేళతాళాలు, డ్రమ్స్ మధ్య చిత్రపటాన్ని గ్రామోత్సవం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి ఈ ఉత్సవానికి నాయీ బ్రాహ్మణులు తరలివచ్చారు.

శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం


స్వామివారిని ఊరేగిస్తున్న భక్తులు

డోన్(రూరల్), మే 21: మండలంలోని యాపదిన్నె గ్రామంలో లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. స్వామివారి ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం గరుడోత్సవం కన్నుల పండువగా జరిగింది. బుధవారం స్వామివారి కల్యాణం, సాయంత్రం రథోత్సవం జరుగుతాయని గ్రామ పెద్దలు తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలు నిర్వహించి, విజేతలకు నగదు బహుమతులు అందజేస్తామని గ్రామ పెద్దలు తెలిపారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

అవుకు, మే 21: శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని బనగానపల్లె సీఐ తిమ్మారెడ్డి హెచ్చరించారు. మంగళవారం మండలంలోని రామాపురంలో బనగానపల్లె రూరల్ సీఐ గంటా సుబ్బరావు, అవుకు, బనగానపల్లె, నందివర్గం ఎస్ఐలు కిరణ్ బాబు, రామిరెడ్డి, తిరుపాల్, పోలీ సులతో కలిసి కార్డన్ సెర్చ్ నిర్వహించారు. సరైన రికార్డులేని 8 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. క్షణికావేశాలకు లోనై జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు.

చాగలమర్రి: గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని ఆళ్లగడ్డ రూరల్ సీఐ హనుమంతనాయక్ హెచ్చరించారు. మంగళవారం గొడిగనూరు గ్రామంలో ఎస్ఐ రమణ్య పర్యవేక్షణలో పోలీసు కవాతు నిర్వహించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ ఘర్షణలకు పాల్పడవద్దని సూచించారు. ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని, ఎవరైనా గొడవలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించి ఘర్షణలకు ప్రేరేపించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు నరసింహులు, నిరంజన్‌రెడ్డి, ఏఎస్ఐ నబీసాహెబ్, పోలీసులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలను అతిక్రమించొద్దు

సంజామల, మే 21: ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్సై రమేష్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో భాగంగా సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులు పెట్టినా, ఆధారం లేకుండా కథనాలు రాసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించమన్నారు. ఎన్నికల కోడ్ సెక్షన్ 144 పోలీస్ చట్టం అమలులో ఉన్నందున ముగ్గురికి మించి గుంపుగా ఉండరాదన్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన రోజు రాజకీయ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యర్థుల ఇళ్ళ ముందు బాణాసంచా పేల్చరాదన్నారు.

ప్యాపిలి: ఎన్నికల నిబంధనలకు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని సీఐ సుధాకర్‌రెడ్డి హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని బస్టాండ్, కిందిగేరి ప్రాంతాల్లో ఆయన గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎన్నికల ఓట్ల లెక్కింపు పూర్తి అయ్యేవరకు ఎన్నికల నిబంధనలు అమలులో ఉంటా యన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ జగదీశ్వరరెడ్డ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.